నేటి దినపత్రిక
# సూర్య
18వ
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
బుధవారం,26 మార్చి 2025


## వెంకన్న సన్నిధిలో నటులు చంద్రకాంత్



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారిని మంగళవారం సినీ నటులు చంద్రకాంత్ కుటుంబ సభ్యుల తో దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు, సిబ్బంది స్వామి చిత్రపటాన్ని అందించారు.

## పిఠాపురంలో ఆర్వోబీ
# నిర్మాణానికి అనుమతి

-రెండవ దశ పరిపాలన అనుమతుల కింద రూ. 59.70 కోట్లు మంజూరు
-రోడ్లు మరియు భవనముల శాఖా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** పిఠాపురం పట్టణంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణానికి పరిపాలనా అనుమతులు ఇచ్చినట్లు రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రైల్వే భద్రత పనుల కింద రోడ్లు మరియు బ్రిడ్జిల నిర్మాణంలో భాగంగా సేతుబంధన్ - కేంద్ర రోడ్లు మౌలిక సదుపాయాల నిధి (సిఆర్ఐఎఫ్) పథకం కింద కాకినాడ జిల్లా పిఠాపురం మున్సిపాలిటీ పరిధిలో వివి సెక్షన్ మీదుగా సామర్లకోట - ఉప్పాడ రోడ్డులో రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణానికి ఆమోదం తెలపడం జరిగిందన్నారు. సామర్లకోట-ఉప్పాడ రోడ్డులోని రైల్వే కి.మీ 640/30-32 వద్ద లెవెల్ క్రాసింగ్ నంబర్ 431 కు బదులుగా రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రెండవ దశ పరిపాలనా అనుమతుల కింద రూ.59.70 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. పిఠాపురం పట్టణంలో ట్రాఫిక్ రద్దీ, స్థానిక ప్రజల ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకుని, గత ఎన్నికల సమయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్థానిక ప్రజలకు ఈ రైల్వే ఓవర్ బ్రిడ్జిని నిర్మిస్తామంటూ హామీ ఇవ్వడం జరిగిందని, నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో కీలకమైన ప్రాజెక్టులు, ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు.

## నిత్యావసరాలు అందుబాటు ధరల్లో
## ఉండేలా చర్యలు తీసుకోవాలి..

- అధికారులకు, వ్యాపారులకు సంయుక్త కలెక్టర్ రాహుల్ మీనా ఆదేశం



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** నిత్యవసరాలు అయినబియ్యం,కందిపప్పు,ఇతరపప్పు ధాన్యాలు, కూరగాయలు అన్నీ అందుబాటు ధరల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు, వ్యాపారులకు సంయుక్త కలెక్టర్ రాహుల్ మీనా ఆదేశించారు.జిల్లా సంయుక్త కలెక్టర్ రాహుల్ మీనా అధ్యక్షతన జిల్లా స్థాయి ధరల నియంత్రణ కమిటీ మంగళవారం, కలెక్టరేట్లో, సంయుక్త కలెక్టర్‌ఛాంబర్‌నందు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ కూరగాయల ధరలు గతంలో నెలరోజుల క్రితంకి ఇప్పటికీ మరియు గత వారానికి ఇప్పటికే ఉన్న వ్యత్యాసాలను ధరలను పరిశీలించి, అలాగే కందిపప్పు మరియు ఇతర పప్పు ధాన్యాలు ధరలు అందుబాటులో ఉన్నది లేనిది సంబంధిత హెూల్సేలర్లు మరియు రిటైర్లను అడిగి తెలుసుకున్నారు. నిత్యవసరాలు అయిన బియ్యం కందిపప్పు ఇతర పప్పు ధాన్యాలు కూరగాయలు అన్నీ అందుబాటు ధరల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు, వ్యాపారులకు ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ రాహుల్ మీనాఆదేశాలు జారీ చేశారు.వినియోగదారులసంఘసభ్యులు మాట్లాడుతూ కాకినాడ నగరానికి సంబంధించి జనాభా పెరుగుతున్నందున మరికొన్ని రైతు బజార్ అందుబాటులోకి తెచ్చేవిధంగా ప్రభుత్వాన్ని చర్యతీసుకోవాలని కోరారు. జాయింట్ కలెక్టర్ ఈ విషయమై తగు నివేదిక ఇవ్వవల్సినదిగా మార్కెటింగ్‌శాఖవారిని ఆదేశించారు. అదేవిధంగా పాల ప్యాకెట్లు, బ్రెడ్ ప్యాకెట్లు మరియు ఇతర ఇతర ఆహార పదార్థాలు ప్యాకింగ్ తప్పనిసరిగా తయారి తేదీని, వినియోగ తేదీని విధిగా ముద్రించవలెనని, ఏదేని ముద్రించ కుండాఉన్నట్లయితేతమ దృష్టికి తీసుకురావాల్సిందిగా సంఘ సభ్యులకు సంయుక్త కలెక్టర్ సూచించారు. వ్యాపారులందరూ వ్యాపార ప్రదేశాలలో ఆయావస్తువుల ధరల వివరాలు పట్టీక రూపంలో విధిగా ప్రదర్శించాలని ఆయన ఆదేశించారు.ఈ సమావేశానికి జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్.ఎస్.ఎస్.

- తరువాయి 2లో..

## వెంకన్న హుండీలకు
## భద్రత ఏది స్వామి

- నిండిన హుండీలకు ప్లాస్టర్లతో మూసిన అధికారులు



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో హుండీలో భక్తులు సమర్పించిన కానుకలకు అరకొరభద్రతఏర్పాట్లు చేయడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.రాష్ట్రంలోనివివిధ ప్రాంతాల నుంచి వేలాదిమంది భక్తులు అధికసంఖ్యలో స్వామి వారిని దర్శించుకు నేందుకు వస్తుంటారు. వచ్చిన భక్తులుస్వామివారికి హుండీలో అధిక సంఖ్యలో కానుకలు సమర్పిస్తారు. అయితే సకాలంలో హుండీలో భక్తులువేసిన కానుకలు లెక్కించడంలోఆలయ అధికారులు కాలయాపన చేస్తుండడంతో అవి పూర్తిస్థాయిలో నిండిపోయి భక్తులు వేసిన కానుకలకు భద్రత కరువైందని పలువురు ఆరోపిస్తున్నారు. మంగళవారం స్వామివారి ఆలయంలో

- తరువాయి 2లో..

## అన్నివేళల్లో అందరికీ సురక్షిత త్రాగునీరు

- ఎల్కెట్ నాచ్యురల్ ఆయిల్స్ యాజమాన్యంచే చందుర్తి గ్రామ ప్రజలకు ఆర్వో ప్లాంట్
- నేటి ఉదయం పది గంటలకు జనసేన ఇంచార్జ్ మర్రిరెడ్డి శ్రీనివాసుచే ప్రారంభం
- గొప్ప పండుగలా సేవా కార్యక్రమం




**కాకినాడ, మేజర్‌న్యూస్ :**మనిషి మనుగడకు, ఆరోగ్యంగా జీవించేందుకు కావాల్సిన కనీస అవసరాల్లో సురక్షిత త్రాగునీరు ప్రధానం. ప్రస్తుతం ప్రభుత్వాలు ప్రజలకు అందించాల్సిన ప్రాథమిక వసతుల్లోనూ మొదటిది త్రాగునీరే. గొల్లప్రోలు మండలం చెందుర్తి గ్రామ పంచాయితీ పరిధిలో నివసిస్తున్న సుమారు 3వేలమందికి పరిశుభ్రమైన త్రాగునీటి సరఫరాకి ఎల్కెట్ నాచ్యురల్ ఆయిల్స్ నడుం బిగించింది. చెందుర్తి గ్రామ ప్రజలకు తాగునీటి సరఫరా చేసి వారి ఆరోగ్యాలకు భరోసా ఇవ్వడానికి లక్షలాది రూపాయలు ఖర్చు చేసి గ్రామ ప్రజలకు సురక్షిత మంచినీరు అందించడానికి ఆర్వో ప్లాంట్ నిర్మించారు. ఈ ప్లాంట్ ద్వారా శుద్ధి చేయబడిన సురక్షిత మంచినీరు వేలాది లీటర్లు చెందుర్తి గ్రామ ప్రజలకు అందించనున్నారు.నేటి ఉదయం పది గంటలకు ఈ ఆర్వో ప్లాంట్ ద్వారా చెందుర్తి ప్రజలకు నీరు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించడానికి పిఠాపురం నియోజకవర్గ జనసేన ఇంఛార్జి మర్రిరెడ్డి శ్రీనివాసు, ప్రముఖ నాయకులు చెందుర్తి రానున్నారు. ఈ సందర్భంగా ఎల్కెట్ నాచ్యురల్ ఆయిల్స్ మేనేజింగ్ డైరెక్టర్ తోట సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ చెందుర్తి గ్రామ ప్రజలకు త్రాగునీరు అందించడానికి ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయడంతోపాటు సమర్ధవంతంగా నీరు అందించేలా పూర్తి నిర్వహణా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సురక్షిత నీరు ఆర్వో ప్లాంట్ ద్వారా సుమారు 3వేల మంది ప్రజలకు అందనుందన్నారు. ఈప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడానికి గొప్ప మనసుతో అంగీకరించిన జనసేన పిఠాపురం ఇంఛార్జి మర్రిరెడ్డి శ్రీనివాసుకి ఎండి తోట సుబ్రహ్మణ్యం కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.

# ఆదరణ పేజ్ 3 పథకం ద్వారా ఉపాధి పనిముట్లు



కొవ్వూరు,మేజర్‌న్యూస్ : రాష్ట్రంలోని బీసీ వర్గానికి చెందిన చేతి వృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆదరణ పేజ్ 3 పథకం ద్వారా ఉపాధి పనిముట్లను అందించడం జరుగుతుందని కొవ్వూరు మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్ర కుమార్ తెలిపారు. మంగళవారం కొవ్వూరు పట్టణంలోని నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులకు ఆదరణ పేస్ 3 దరఖాస్తును అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ కులవృత్తులు చేసుకుంటూ జీవనం గడుపుతున్న చేతి వృత్తిదారులకు మారుతున్న కాలానికి అనుగుణంగా అవసరమైన పనిముట్లను అందించడంలో భాగంగా కులవృత్తిదారులకు అవసరమైన పనిముట్లను వాటి విలువలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపించేందుకు కులవృత్తుదారులతో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టి వివరాలు తెలిపే దరఖాస్తును అందించడం జరిగిందని అన్నారు. వారికి అవసరమైన పనిముట్లు వాటి విలువలను తెలియజేస్తూ నివేదిక అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని, కొవ్వూరు పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు మేడూరి వీర్రాజు, గౌరవ అధ్యక్షులు కోడూరి రాము, ప్రధాన కార్యదర్శి పట్నాల శ్రీనివాస్, చింతలపూడి ప్రసాద్, పట్నాల వీరన్న, వేములూరి సూరిబాబు, నమ్మాల రమణ, అలజంగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బోడపాటి కాంతం ఆధ్వర్యంలో ప్రమాదాల నివారణ మెలకువలు



కోటనందూరు, మేజర్‌న్యూస్ : కాకినాడ జిల్లా తుని నియోజకవర్గానికి చెందిన శ్రీకాంత్ స్పీచ్ తెరపి హీరింగ్ ఇనిస్టిట్యూట్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధి బోడపాటి కాంతం ఆధ్వర్యంలో కోటనందూరు మండలం కోటనందూరు సెంటర్లో ద్విచక్ర వాహనదారులకు, ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాల నివారణ, అవగాహన కల్పించుటపై సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో రోడ్డుపై పయనించే ఫోర్ వీలర్స్ వాహనదారులు, ద్విచక్ర వాహనదారులు రోడ్డుమీద పైనుంచే వాహనాలను గమనిస్తూ డ్రైవింగ్ చేయాలని, ఆదమరిస్తే ప్రమాద ఛాయలు దగ్గరవుతాయని, తల్లిదండ్రులు పిల్లలకు వాహన మిచ్చి రోడ్డు మీదకు పంపకూడదని అట్లు పంపినచో తల్లిదండ్రులు అపరాధ రుసుము చెల్లించాల్సి ఉంటుందని, వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, ప్రతి వాహనానికి రికార్డు సరిగా ఉంచుకోవాలని, మత్తు పానీయాలు సేవించి వాహనాలు నడపరాదని, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదని, అటువంటివారు శిక్షార్హులు అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో ప్రతినిధులు, నాగ శ్రీవల్లి, అచ్చారావు, నాగరాజు, అప్పలకొండ, మణికంఠ, భవాని, ముత్త సునీత, లక్ష్మి, సత్య, టైలరింగ్ టీచర్ సుజాత, చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన మహిళలు పాల్గొన్నారు.

# ఫోక్సో చట్టంపైన అవగాహన సదస్సు

ఏలూరు,మేజం న్యూస్ : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనం నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, చైల్డ్ రైట్స్ అడ్వకేసి ఫౌండేషన్‌సంయుక్తముగా బాల్యవివాహాల నిరోధం,బాలలపై అత్యాచారాల నివారణ(ఫోక్సో) చట్టం పైన అవగాహన సదస్సును,పరిసర ప్రాంతాలలోని వివాహాల నిర్వహించే ఫాదర్లకు,విద్యాశాఖ రెవెన్యూ, స్వచ్ఛంద సంస్థల యాజమాన్యాలకు (ఎన్.జి.ఓ), విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్ మాట్లాడుతూ వివాహాలు నిర్వహించే పురోహితులు,పాస్టర్లు ,ఇమాములు తమ వద్దకు వచ్చి వివాహం నిర్వహించమని కోరిన వారి పూర్తి వివరాలు,చిరునామా వయసు ధ్రువీకరణ పత్రాలను క్షుణముగా పరిశీలించిన తర్వాతే మాత్రమే వివాహాలు జరిపించాలని తద్వారా ప్రస్తుత సమాజంలో ఎదుర్కొంటున్న బాల్య వివాహ వ్యవస్థను సమూలంగా నిర్మూలించవచ్చని సూచించారు, బాల్య వివాహాలు ఎవరి దృష్టికైన వచ్చిన ఆ వివరాలను దగ్గరలోని సంబంధిత అధికారులకు గానీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కాని తెలియజేయాలని సూచించారు. ఏ విధమైన న్యాయసహాయం అవసరమైన 15100 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి సమస్యను వివరించుకున్న తక్షణ సహాయం అందుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి.ఓ.పి.సూర్య చక్రవేణి,ఎల్ఎస్ కోఆర్డినేటర్ రాధాకృష్ణ,సిడబ్ల్యూ సి మెంబర్ పి.వెంకటేశ్వరరావు,క్రాఫ్ జిల్లా కోఆర్డినేటర్ వినోద్,సభ్యులు రాజేశ్వరి,తదితరులు పాల్గొన్నారు.

# ఆకలి అన్న వారికీ లేదు అనకుండా అన్నం పెట్టిన అమ్మ డొక్కా సీతమ్మ



–పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో తుమ్మలపల్లి రమేష్ సొంత ఖర్చులతో నిర్విరామంగా జగ్గంపేటలో డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహణ

జగ్గంపేట,మేజర్‌న్యూస్ : ప్రతి మంగళవారం జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో పాత పోలీస్ స్టేషన్ వద్ద డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు. ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ప్రతి మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఈ అన్నదానం జరుగుతుంది. పేదలు, ఇతర ప్రాంతాల నుంచి జగ్గంపేట పని మీద వచ్చే వారు, చిన్న చిన్న వ్యాపారులు ఇక్కడ అన్నం స్వీకరించడం జరుగుతుంది. ఈరోజు డొక్కా సీతమ్మ కాంటీన్ కి జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యి స్వయంగా పేదలకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు స్ఫూర్తితో గత ఎన్నికల అనంతరం నుండి జగ్గంపేట టౌన్ లో సొంత ఖర్చులతో ఈ డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సూరంపాలెం బాలు,రాజనాల శ్రీను,ఉలిసి ఐరాజు, మాదారపు వీరబాబు,బొడ్డుకొండ వెంకటరమణ, కురుమల్ల నాగేశ్వరరావు, కనకరాజు, అడబాల వీరబాబు,గంధం శ్రీనివాస్, డ్రిల్ గోకేడ రమణ, డ్రిల్ మాస్టారు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# నిత్యావసరాలు అందుబాటు ధరల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలి..

మొదటిపేజీ తరువాయి

సత్యనారాయణ రాజు, జిల్లా పౌర సరఫరాల మేనేజరు ఎమ్.దేవుల నాయక్, అసిస్టెంట్ కంట్రోలర్, లీగల్ మెట్రలజీ ఎస్.సలీం, అసిస్టెంట్ డైరెక్టర్ మార్కెటింగ్ పి.రాఘవేంద్ర కుమార్, కమర్షియల్ టాక్స్ నుండి జి.పద్మావతి, రైతు బజార్ల ఎస్టేట్ ఆఫీసర్లు, రైస్ మిల్లర్ల ప్రతినిధులు, హోల్ సేల్ వ్యాపారులు, రిటైల్ వ్యాపారాలు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వెంకన్న హుండీలకు భద్రత ఏది స్వామి

మొదటిపేజీ తరువాయి

హుండీలు పూర్తిస్థాయిలో నిండిపోవడంతో ఆలయ అధికారులు మొక్కుబడిగా ప్లాస్టిక్ ప్లాస్టర్లతో హుండీలకు సీలు వేసి ఆరకొర భద్రత ఏర్పాటు చేశారు. ఈభద్రతఏర్పాట్లపై భక్తులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు .ఇప్పటికైనా దేవాదాయ శాఖ అధికారులు 15 రోజులకు ఒకసారి హుండీలో భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించేందుకుచర్యలుతీసుకోవాలనిపలువురు భక్తులు కోరుతున్నారు.

# గురుకులంలో ఐదో తరగతి ప్రవేశానికి ఏప్రిల్ 9 వరకు పొడిగింపు

– ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యేశ్వరరావు



రాజవొమ్మంగి, మేజర్‌న్యూస్: ఏపీ గురుకుల పాఠశాలల్లో ఐదవ తరగతి ప్రవేశానికి ఏప్రిల్ 9వరకు ఆన్లైన్‌లో దరఖాస్తులు చేసుకోవడానికి పొడిగించడం జరిగిందని స్థానిక బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యేశ్వర రావు తెలిపారు. అలానే 6 నుండి 9 వరకు బ్యాక్ లాగ్ సీట్ల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 20న ఎంట్రన్స్ ఎగ్జామ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కాగారాజవొమ్మంగి బాలికల గురుకుల పాఠశాల నందు ఐదవ తరగతిప్రవేశానికి ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుం దని ఈవిషయం విద్యార్థులు తల్లిదండ్రులు గమనించి సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ప్రిన్సిపల్ కోరారుమరిన్ని వివరాలకు పాఠశాలకు వచ్చి సంప్రదించాలన్నారు.

# పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

ఏలూరు,మేజర్‌న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రికి సిపిఎం జిల్లా కార్యదర్శి ఏరవి బహిరంగలేఖరాశారు.రాష్ట్ర ముఖ్య మంత్రికి, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి స్థానంలో మీరు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో,పనుల విషయంలో పరిశీలన చేసేందుకు మూడుసార్లు వచ్చియున్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం పోలవరం ప్రాజెక్టుకి ప్రాధాన్యత ఇచ్చి మీరు రావడం ఆహ్వానించతగ్గదే. అయితే అదే క్రమంలో ఆ ప్రాజెక్టు నిర్మాణానికి తమ భూములు ఇచ్చి త్యాగం చేసిన నిర్వాసితుల యెడల మీరు చూపుతున్న సవతి తల్లి వైఖరి మా పార్టీకి తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు నిర్వాసితుల సమస్యపై పోలవరం పర్యటనలో ఎక్కడా మాట్లాడలేదు. కనీసం నిర్వాసిత కాలనీలో సౌకర్యాలు లేక వారు పడుతున్న ఇబ్బందులను తెలుసుకొనే ప్రయత్నం కూడా చేయలేదు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు. కుక్కునూరు, వేలేరుపాడు రెండు మండలాల్లో 159 గ్రామాలకుగాను కేవలం 39 గ్రామాలకు మాత్రమే పరిహారం ఇచ్చారు. కాంటూర్ లెక్కలు తప్పు అని 2022 గోదావరి వరదలు తేల్చాయి. కుక్కునూరు, వేలేరుపాడు మండలాలను యూనిట్‌గా తీసుకొని పరిహారం ఇవ్వడం ద్వారానే నిర్వాసితులకు న్యాయం జరుగుతుంది. అలాగే 10 ఏళ్ళ క్రితం హామీ ఇచ్చిన ప్యాకేజీని ఇప్పుడు ఇవ్వడం సమంజసం కాదు,ప్రస్తుత ధరకు తగ్గట్లుగా పెంచి ఇవ్వాలి. ఇప్పుడేమో 41.15 కాంటూర్ కంటే ఎత్తు పెంచబోమని పార్లమెంట్ సాక్షిగా తీర్మానం చేస్తే, మన రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు మద్దతు తెలపారు. 2017 కటాఫ్ తేదిగా నిర్ణయించి 18 సంవత్సరం నిండిన వారికి మాత్రమే పరిహారం అని చెప్తున్న ప్రభుత్వం,నేటికీ పునరావాసం కల్పించకుండా ఆలస్యం చేసిన ఫలితంగా వీరి సంఖ్య క్రమేపి పెరుగుతూనే ఉంది. జిల్లాకు ఒక రీతిలో కటాఫ్ తేదీ నిర్ణయించడం అన్యాయం.గతంలో 1.15 లక్షల ఇచ్చిన భూములకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలి. గత ప్రభుత్వం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ 10 లక్షల హామీని ఈ ప్రభుత్వం అమలు చెయ్యాలి.

# అంకితభావం, నిబద్ధతతో పనిచేయాలి



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** భూ పరిపాలన వ్యవహారాలు చూసే అతి ముఖ్యమైన వ్యవస్థ రెవెన్యూ వ్యవస్థని ఈ వ్యవస్థలో జవాబుదారీతనం అంకితభావం నిబద్ధతతో పనిచేస్తూ రెవెన్యూ రికార్డులు నిర్వహణలో జిల్లాను ప్రథమస్థానంలో నిలపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి రెవెన్యూ సిబ్బందికి సూచించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు రెవెన్యూ ఉద్యోగులతో జిల్లా జాయింట్ కలెక్టర్ శిక్షణ కార్యక్రమం నిర్వహించి భూపరిపాలన అంశాల ఫైలింగ్ నిర్వహణ విధి విధానాల పట్ల పరిపూర్ణమైన అవగాహనను పెంపొందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రిపోర్టులు స్పష్టతతో తయారుచేసేందుకు అందుబాటులో ఉన్న సాంకేతికతను జోడిస్తూ పారదర్శకంగా రూపొందించాలని ఆదేశించారు. ప్రజా అవసరాల కోసం ప్రభుత్వం భూమి సేకరణకు ఈ రికార్డులే ఆధారమన్నారు. భూరికార్డులు, పన్ను రికార్డులు, ఆస్తి రికార్డులు మరియు ఇతర సంబంధిత పత్రాలను నిర్వహించే ప్రక్రియ రెవెన్యూ శాఖ యొక్క ముఖ్యమైన బాధ్యతని ఇది పౌరులకు ప్రభుత్వానికి ముఖ్యమై న సమాచారాన్ని అందిస్తుందన్నారు. గ్రామస్థాయి వీఆర్వో నుండి కలెక్టరేట్ వరకు రెవెన్యూ సంబంధిత నివేదికలు సకాలంలో ప్రాపర్గా స్పష్టతతో రికార్డులు రూపొందించి సమర్పించాలన్నారు. క్షేత్రస్థాయి నుండి భూ సమస్యలపై సంబంధిత తాసిల్దార్ ఆర్డీవోలు విచారించి స్పెసిఫిక్ రిమార్కులతో కలెక్టరేట్ సమర్పించాలని ఆదేశించారు. తద్వారా రెవెన్యూ సిబ్బంది సామర్థ్యాలను నాలెడ్జను పెంపొందించుకుంటూ డ్రాఫ్టింగ్‌లో అక్షర దోషాలకు తావు లేకుండా సాంకేతికతను జోడిస్తూ కచ్చితత్వంతో కూడిన నివేదికలను సమర్పించాలన్నారు. కోర్టు కేసులు పరిష్కారం విషయంలో కంటెంట్‌కు జాప్యాలకు తావు లేకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేస్తూ భూపరిపాలన అంశాల నిర్వహణ తీరు పట్ల భూయజమానులకు విశ్వసనీయతను, పనులు సకాలంలో జరుగుతాయననే నమ్మకాన్ని పెంపొందించే దిశగా పనిచేయాలన్నారు. రికార్డులను భౌతికంగా, డిజిటల్‌గా భద్రపరచాలన్నారు. రికార్డులను క్రమబద్ధంగా సులభంగా అందుబాటులో ఉండేలా నిర్వహించాలన్నారు. రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని, తద్వారా సమాచారం ఖచ్చితంగా ఉంటుందన్నారు. పౌరులు, ఇతర సంబంధిత వ్యక్తులు రికార్డులను సులభంగా యాక్సెస్ చేయగలగాలన్నారు.

రికార్డులను డిజిటలైజ్ చేయడం వల్ల వాటిని నిర్వహించడం యాక్సెస్ చేయడం సులభం అవుతుందన్నారు. భూమి యాజమాన్య హక్కుల విషయంలో వివాదం తలెత్తినప్పుడు రికార్డ్ ఆఫ్ రైట్ ను ప్రామాణికముగా పరిగణిస్తారన్నారు. డిఆర్ఓ బిఎల్ఎన్ రాజకుమారి మాట్లాడుతూ పూర్తి సమన్వయంతో భూ పరిపాలన, ఎన్నికల నిర్వహణ, కోర్టు కేసుల పరిష్కారం అంశాలలో నైపుణ్యాలను పెంపొందించుకుని మెరుగైన సేవలను అందించాలన్నారు. కలెక్టరేట్ పరిపాలనాధికారి కడలి కాశీ విశ్వేశ్వరరావు ప్రతి సీటుకు సంబంధించి ఉద్యోగుల జాబ్ చార్ట్ ప్రకారం నిర్వహించాల్సిన విధివిధానాల పట్ల పరిపూర్ణమైన అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ సూపరింటెం డెంట్లు శివరాజ్, రమణకుమారి, ఉపతాహసిల్దార్లు వంశీ, ఏసుబాబు, సిబ్బంది భరత్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు ఉన్న ప్రతీ వ్యక్తికి ఇకెవైసి తప్పనిసరి

**– తహశీల్దార్ వెంకటలక్ష్మీ**



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం మండల, పట్టణంలోని రేషన్ కార్డు కలిగిన ప్రతీ వ్యక్తి కూడా ఇ-కెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని పెద్దాపురం తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ రేషన్‌కార్డు కలిగిన ప్రతీ వ్యక్తి మార్చ్ 31లోపు ఇకెవైసి చేయించుకోవాలని, తద్వారా రేషన్ ఎటువంటి ఇబ్బంది లేకుండా తీసుకోవచ్చునని తెలిపారు. ఇప్పటికే రేషన్‌కార్డు కలిగిన వ్యక్తులు ఇకెవైసి చేయించుకున్నట్లైతే అవసరం లేదని, ఆరు నుండి 60ఏళ్ళ వయసు కలిగిన వ్యక్తులు ఇకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. వారి పరిధిలో ఉన్న రేషన్ డీలర్లు, ఎండియు ఆపరేటర్లు గాని, స్థానిక వీఆర్వోల వద్ద ఇకెవైసి చేయించుకోవాలని తహశీల్దార్ తెలిపారు. పెద్దాపురం మండలంలో 1,10,438 కార్డులకు గాను ఇకెవైసి 98888 మంది ఇకెవైసి అయిందని, మిగతా 11,550 చేయవలసి ఉందని ఆమె తెలిపారు.

# కిమ్స్ హాస్పిటల్స్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం



**అల్లవరం, మేజర్‌న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం కొమరగిరిపట్నం గ్రామంలో పాత బస్టాండు వద్ద శ్రీ సత్య సాయి బాబా మందిరం వద్ద జనసేన పార్టీ కిమ్స్ హాస్పిటల్స్ అమలాపురం వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం మంగళవారం జరిగింది. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ సుశీల, లివింగ్‌స్టోన్ జనరల్ మెడిసిన్ డాక్టర్ వెంకట్ గునిశెట్టి, ఆర్థోపెటిక్ డాక్టర్ ఆప్తమాలజీ విభాగం నుంచి భవితరాణి అండ్ తోట మౌనిక తదితరులు పాల్గొన్నారు. ఈ యొక్క క్యాంపునకు మెడికల్ ఇన్చార్జిగా బి.ధర్మప్రసాద్ పాల్గొన్నారు. ఈ ఉచిత వైద్య సేవలో జనసేన పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నల్లా రాము, పిండి గణపయ్య సీనియర్ నాయకుడు కటిక రెడ్డి బాబి, గుర్రం కృష్ణ బెండమూర లంక సీనియర్ నాయకులు రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబు రాజు, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు మంతిన సురేష్ రాజు, కొమరగిరిపట్నం గ్రామ వార్డు సభ్యులు నార్ని అన్నపూర్ణ, బుంగ మధు కుమార్, ఆచంట నాగరాజు, గుర్రం లవ కుమార్, పరసా కిరణ్, వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ దాట్ల గోపిరాజు, నీటి సంఘం వైస్ చైర్మన్ ఎర్రం శెట్టి నాగేశ్వరరావు, రొక్కల నాగేశ్వరరావు,కంకిపాటి గోపి, ఆకుల సతీష్, పిల్లా ప్రసాద్, పిండి సురేష్, సాధనాల రవికుమార్, దైవల సతీష్, చింతలపూడి రమేష్ బాబు (జనసేన యువజన విభాగం అధ్యక్షుడు), గోళ్ళ కమల, యాళ్ల బిందాస్, కొమ్ముల పవన్, మద్దాల నాగబాబు, కుమార్ తదితర నాయకులు, జన సైనికులు, కూటమి కార్యకర్తలు, గ్రామ ప్రజలు అందరూ కూడా ఈ యొక్క వైద్య శిబిరంలో పాల్గొని కిమ్స్ వైద్య ఆసుపత్రి సేవలను పొందారు. కంటి పరీక్షలలో ఆపరేషన్ అవసరం అయినటువంటి వారికి కిమ్స్ అమలాపురం ఆసుపత్రి నందు కంటి కంటి ఆపరేషన్ కు వారే తీసుకువెళ్లి చేయిస్తున్నారు.

# మెగా డి.యస్.సి.పరీక్షలకు ఆన్-లైన్ ద్వారా ఉచిత శిక్షణ

–దరఖాస్తు చేసుకునేందుకు గడువును మార్చి 31 వరకూ పొడిగింపు

– జిల్లా బిసి సంక్షేమ అధికారి శశాంక

**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ బి.సీ స్టడీ సర్కిల్ రాజమహేంద్రవరం నందు మెగా డి.యస్.సి. పరీక్షల కొరకు ఆన్-లైన్ ద్వారా త్వరలో ఉచిత శిక్షణ కోసం దరఖాస్తు చేసుకునేందుకు గడువును మార్చి 31 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి, స్టడీ సర్కిల్ సంచాలకులు బి శశాంక మంగళ వారం ఒక ప్రకటనలో తెలియచేసారు.

టెట్ (టీచర్ ఏలిజిబిలిటీ టెస్ట్) పరీక్షలో అర్హత సాధించిన వారికి తూర్పుగోదావరి జిల్లా వాసులకు మాత్రమే బి. సి..మరియు కేటగిరీలకు చెందిన అభ్యర్థుల నుండి మెగా డి.యస్.సి. పరీక్షల కొరకు ఉచిత ఆన్-లైన్ శిక్షణకు దరఖాస్తులు స్వీకరించబడును. టెట్ నందు ఉత్తీర్ణులైన వారు అర్హులు మరియు టెట్ పరీక్షల మార్కుల ఆధారంగా ఎంపిక చేయబడుదురు. మెగా డి. ఎస్. సి ఆన్లైన్ ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తులు స్వీకరించు తేదీ విడిగించబడినది మార్చి 31వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవలసి ఉంటుందని తెలియజేశారు.

మెగా డి.యస్.సి. ఆన్-లైన్ ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తు చేయు వారు టెట్ (టిచర్ ఏలిజిబిలిటీ టెస్ట్) పరీక్షలో అర్హత సాదించిన మార్కుల పత్రము, నేటివిటీ పత్రము, కుల ధృవీకరణ పత్రము, ఆదాయ ధృవీకరణ పత్రము ఆధార్ కార్డు మరియు 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరచి ఆంధ్రప్రదేశ్ బిసి స్టడీ సర్కిల్, నియర్ ఆర్ట్స్ కాలేజ్ వై జంక్షన్ రాజమహేంద్రవరం కార్యాలయము నందు మీ దరఖాస్తులు అందజేయవలెను. మార్చి 10వ తేదీ నుండి దరఖాస్తు పత్రాలను ఈకార్యాలయము నందు అందుబాటులో ఉంచినట్లు తెలియ చేశారు. మరిన్ని వివరాలకు నేరుగా కార్యాలయములో గాని, ఫోన్ నెంబరు 9393934825, 9705326221, 90000 58102 నందు సంప్రదించగలరని రాజమహేంద్రవరం ఆంధ్ర ప్రదేశ్ బి.సి. స్టడీ సర్కిల్ సంచాలకులు బి. శశాంక తెలియజేశారు.

# ఎస్‌డబ్ల్యూపి షెడ్ నందు శిక్షణా కార్యక్రమం

**– ముఖ్య అతిధిగా పాల్గొన్న డిఎల్‌పిఓ బాలామణి**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్ ఆదేశాలమేరకు పెద్దాపురంమండలంలోని జి.రాగంపేట లో ఎస్.డబ్ల్యూ.పి. షెడ్ నందు ఎల్‌టిటిలో భాగంగా పెద్దాపురం డిఎల్‌పిఓ ఎం.బాలామణి ఆధ్వర్యంలో కార్యదర్శులకు, క్లాప్ మిత్రలకు శిక్షణా కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా డిఎల్‌పిఓ ఎం.బాలామణి మాట్లాడుతూ పంచాయతీ సెక్రటరీలు, క్లాప్ మిత్రలకు స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్రలో భాగంగా ఘనవ్యర్థాలపై శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని, ఈ శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని డిఎల్‌పిఓ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఇఓ & పిఆర్‌డి రమణమూర్తి, డి.మార్కండేయులు, రీసోర్స్ పర్సన్ పి.శిరీష, డి.ఆర్.సి. టెక్నికల్ కోఆర్డినేటర్స్, గణేష్, లక్ష్మణ్, జి.రాగంపేట పంచాయతీ సెక్రటరీ ద్వారంపూడి సూర్యనారాయణరెడ్డి, తుని, తొండంగి మండలాల పంచాయతీ కార్యదర్శులు, క్లాప్ మిత్రలు, పంచాయతీ సిబ్బంది వర్ధనపు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా పంచాయతీ సెక్రటరీలకు, క్లాప్‌మిత్రలకు శిక్షణ ఇవ్వడం జరిగింది.

# విజయవాడలో కలెక్టర్ల సమావేశం

**– పాల్గొన్న జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సగిలి**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** విజయవాడలో నిర్వహిస్తున్న కలెక్టర్ల సమావేశానికి కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి హాజరయ్యారు. ఈసమావేశం రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నారు.

# జిల్లాలో 12 ఉప సర్పంచ్‌ల, ఒక ఎంపిపి, రెండు కో ఆప్షన్ సభ్యుల పరీక్ష ఎన్నికలు




- మార్చి 27వ తేదీ ఎన్నికల నిర్వహణాపై పంచాయతి రాజ్, రెవిన్యూ, పోలీస్, ఇతర సమన్వయ శాఖల అధికారులతో సమావేశం
- ఎన్నికలను సజావుగా నిష్పక్షపాతంగా నిర్వహించాలి
- జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లాలో 12 గ్రామాలలో ఉపసర్పంచ్‌ల, బిక్కవోలు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు , పెరవలి, రంగంపేటల రెండు కోఆప్షన్ సభ్యుల పరోక్ష ఎన్నికల ప్రక్రియను సజావుగా నిష్పక్షపాతంగా నిర్వహించాలని,ఆమేరకు అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్నరాముడు స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయ సమావేశ మందిరంలో ఒక ఎంపిపి, రెండు కో ఆప్షన్ సభ్యుల, 12 ఉప సర్పంచ్ పరోక్ష ఎన్నికలకు ఎన్నికల అధికారులతో, సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు మాట్లాడుతూ మార్చి 27వ తేదీన ఉదయం 11 గంటలకు జిల్లాలో 12 గ్రామాల కి చెందిన 12 మందికి ఉప సర్పంచ్ ఎన్నికలు, బిక్కవోలు ఎంపిపి అధ్యక్షులు , పెరవలి మండలం కో ఆప్షన్ సభ్యుల, రంగంపేట మండలం కో ఆప్షన్ సభ్యుల ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గోకవరం మండలం – మల్లేశ్వరం, కొవ్వూరు మండలం–పెనకనమెట్ట,రాజానగరం మండలం–పాతతుంగపాడు,గోపాలపురం మండలం –కొవ్వూరుపాడు ,వెంకటాయ పాలెం, తాళ్లపూడి మండలం–తాళ్లపూడి, అనపర్తిమండలం– లక్ష్మీ నరసాపురం,రంగంపేటమండలం – మర్రిపూడి, కడియం మండలం–మురమండ,సీతానగరమండలంమునికూడలి,ఉండ్రాజవరం మండలం –ఉండ్రాజవరం గ్రామాల్లో ఉప సర్పంచ్‌లకు ఎన్నికలు నిర్వహించ బడతాయని తెలిపారు. ఎన్నికల నిర్వహించే సమ యంలో ఎన్నికల అధికారులు ఏదైనాకారణంతోఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహించ లేని పక్షంలో తదుపరి రోజూ శెలవు దినం అయినప్పటికీ, కానప్పటికీ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహించాలని తెలిపారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల నిలిపివేయు కారణాలను లిఖితపూర్వకంగా నమోదు చేసి ఉప సర్పంచ్ ఎన్నికను ఇతర తేదీన నిర్వహించేందుకు ఆదేశించవచ్చు, అనుమతించవచ్చు అని తెలిపారు. ఎన్నికల నిర్వహించే సమయంలో పోలీసు బందోబస్తు పకడ్బందీగావ్యవహరించాలని తెలిపారు.మార్చి27ఉదయం11 గంటలకి ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ఉపసర్పంచ్ ఎన్నికల నియమావళి 2006 ప్రకారం ఎన్నికల నిర్వహించా ల్సిందిగా జాయింట్ కలెక్టర్ తెలిపారు.ఏదైనా సభ్యుడు ఉప సర్పంచ్ ఎన్నిక కోసం ఒక్క సభ్యుని మాత్రమే ప్రతిపాదించాలని తెలిపారు. మరొక సభ్యుడు మద్దతు ఇవ్వాలన్నారు. ప్రతిపాదించ బడిన, మద్దతు పొందిన అందరి అభ్యర్థుల పేర్లను సమావేశా అధ్యక్షుడు చదివి వినిపించాలన్నారు. పోటీ చేస్తున్న అభ్యర్థులకు నామినేషన్ ఉపసంహరణకు 30 నిమిషాల సమయం ఇవ్వబడుతుంది అన్నారు.ఒకే ఒక అభ్యర్థి చెల్లుబాటు అయ్యే విధంగా నామినేట్ అయితే వారిని ఎన్నికైనట్లుగా ప్రకటించాలన్నారు. సమావేశ అధ్యక్షుడు ఉప సర్పంచ్ అభ్యర్థి పొందిన ఓట్ల సంఖ్యను లెక్కించి, ప్రతి అభ్యర్థి వచ్చిన ఓట్లను ప్రకటించాలన్నారు. ఎక్కువ ఓట్లు పడిన అభ్యర్థులు ఎన్నికైనట్లుగా ప్రకటించాలన్నారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, కోఆప్షన్ సభ్యుల ఎన్నికల కోసం 27.03.2025న ఉదయం 10.00గంటలకు ముందు నామినేషన్ల స్వీకరణ పూర్తి చెయ్యాలి. అనంతరంనామినేషన్ల పరిశీలన ఉదయం 10.00 నుంచి మధ్యాహ్నం 12.00 గంటలలోగా పూర్తి చెయ్యాలి. చెల్లుబాటు అయ్యే నామినేట్ అభ్యర్థుల జాబితా ప్రచురణ మధ్యాహ్నం12.00గంటలకు ప్రకటించాల్సి ఉంటుందన్నారు. అభ్యర్థిత్వం ఉపసంహరణ సమయం మధ్యాహ్నం 1.00 గంట వరకూ ఉంటుందన్నారు. గత సమావేశాలలో ప్రమాణం చేయని సభ్యులుఎవరైనా ఉంటే,సంబంధిత నిబంధనలకు అనుగుణంగా ప్రమాణం చేయిస్తారన్నారు. పరోక్ష విధానంలో మ.1.00 గంట నుంచి ఎన్నికలను నిర్వహించడంజరుగుతుంది.ఎన్నికలు పూర్తయిన అనంతరం ఫలితాల ప్రచురణ చెయ్యాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ టి సీతారామమూర్తి, అదనపు ఎస్పీ ఏవి సుబ్బరాజు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు కాకినాడ జెడ్పీ డిప్యూటి సీఈవో ఎస్.రామ్‌గోపాల్, ఏలూరు జెడ్పీ ఇంఛార్జి సీఈవో కే.భీమేశ్వర్,ఎడి మార్కెటింగ్ ఎమ్ సునీల్ వినయ్ లతో పాటు జిల్లా గ్రామ పంచాయతీ అధికారి వి శాంతామణి, డివిజనల్ పంచాయతీ అధికారులుఎం.నాగలత, వై.అమ్మాజీ, ఎస్.ఈ,ఆర్డ బ్ల్యూఎస్ బీవీగిరి డిఎస్పీలు భవ్య కిశోర్, వై.శ్రీకాంత్,బి.విద్యా, ఎంపిడివోలు,ఈవో పీఆర్డీలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి విపత్తుల సమయంలో సహాయక చర్యల సంసిద్ధతపై మాక్ డ్రిల్

- ఈ నెల 29న తాళ్ళరేవు మండలం కొత్తలంక గ్రామంలో నిర్వహణ
- జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు వెల్లడి

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** వరదలు, తుఫానులు ఇతర ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు చేపట్టవలసిన తక్షణ సహాయక చర్యలు సంసిద్ధతపై ఈనెల 29న తాళ్ళరేవు మండలం కొత్తలంక గ్రామంలో మాక్ డ్రిల్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు తెలిపారు. మంగళవారం కాకినాడ కలెక్టరేట్‌లో విపత్తుల నిర్వహణపై ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు చేపట్టవలసిన తక్షణ సహాయక చర్యలు సంసిద్ధతకు తీసుకోవలసిన చర్యలపై డీఆర్వో జె.వెంకటరావు.. వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. రెవెన్యూ, వైద్య ఆరోగ్యం, అగ్నిమాపక, ట్రాన్స్పోర్ట్, ప్రజా రవాణా, ఇరిగేషన్, వ్యవసాయం, మత్స్య, విద్యుత్, పౌరసరఫరాలు, రోడ్డు భవనాలు, సమాచార పౌర సంబంధాలు, ఆర్డబ్ల్యూఎస్ తదితర శాఖల అధికారులు విపత్తుల సంభవించిన సందర్భాల్లో ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపట్టే చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 29న తాళ్లరేవు మండలం కొత్తలంకలో విపత్తుల నిర్వహణపై నిర్వహించే మాక్ డ్రిల్ విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. వరదలు, తుఫానులు, భూకంపాలు ఇతర ప్రకృతి



వైపరీత్యాలు సంభవించినప్పుడు చేపట్టవలసిన తక్షణ సహాయక చర్యలు సంసిద్ధతను మాకు డ్రిల్ లో ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ మాక్ డ్రిల్ కు, 28వ తేదీన నిర్వహించే టేబుల్ టాప్ ఎక్సర్సైజుకు ఆయా శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని ఆయన ఆదేశించారు.సమావేశంలో కాకినాడ ఆర్డీవో ఎస్.మల్లి బాబు, జిల్లా అగ్నిమాపక అధికారి పీవీఎస్ రాజేష్, పౌరసరఫరాల సంస్థ డీఎం ఎం దేవులా నాయక్, ఐసీడీఎస్ పీడీ కె. విజయ కుమారి, ఇరిగేషన్ ఈఈ జి శేషగిరిరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ కె.భారతి, తాళ్ళరేవు తహసీల్దార్ పీ.త్రినాథరావు, డివిజనల్ పిఆర్‌ఓ పి.రవి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 30న వేద స్వస్తి



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** విశ్వావసు నామ సందర్భంగా ఉగాది పర్వదినాన సుహృద్ సంస్మరణార్థం ఈనెల 30నసుహృద్ చారిటబుల్ ట్రస్ట్ మరియు శ్రీ బ్రాహ్మణ అభివృద్ధి సమాఖ్యసేవాసంఘం సంయుక్తా ద్వర్యంలో వేదస్వస్తి నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు పూజ్యం హరి నాగేంద్ర శర్మ తెలిపారు. స్థానిక డైరీ ఫారం సెంటర్ రాజీవ్ గృహకల్పవద్దనున్నఅభయాంజనేయస్వామిఆలయ ప్రాంగణం లో 30వ తారీకు సాయంత్రం ఐదు గంటల నుండి వేద స్వస్తి కార్యక్రమం నిర్వహించబడుతుందని వివరించారు. ఆరోజు నూతన సంవత్సర పంచాంగాలను పంపిణీ చేయడమే కాక బ్రాహ్మణులకు ఉగాది పర్వదిన సందర్భంగా స్వయంపాక కార్యక్రమాన్ని కూడా చేపట్టామని తెలిపారు. సమావేశానికి ట్రస్ట్ చైర్మన్ గరిమెళ్ళ లక్ష్మీ నరసింహ శర్మ అధ్యక్షత వహిస్తారని, గౌరవ అతిథిగా సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులుపసుమర్తిసత్యనారాయణమూర్తి పాల్గొంటున్నారని తెలిపారు. ఉగాది సందర్భంగా వేద స్వస్తి కార్యక్రమంలో పంచాంగ శ్రవణ కార్యక్రమం కూడా ఉంటుందని భక్తులందరూ పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా నాగేంద్ర శర్మ విజ్ఞప్తి చేశారు. వివరాలకు 90636 58888 లో సంప్రదించవచ్చన్నారు.

# భరద్వాజ సేవా సంఘంచే ఉగాది పురస్కారాలు

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** భరద్వాజ సేవాసంఘం ఆధ్వర్యంలో స్థానిక గాంధీ భవన్ ప్రక్కన ఉన్న దంటు కళాక్షేత్రంలో ఈనెల 30న ఉగాది సందర్భంగా యువ ప్రతిభావంతులను ఉగాది పురస్కారాలతో సత్కరిస్తున్నట్లు సంఘ ప్రతినిధి మండలిక వెంకటశాస్త్రి తెలిపారు. 30 ఉదయం 9.30 గంటలనుండి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని ముఖ్యఅతిథిగా బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు వస్తున్నారని వారి చేతుల మీదుగా యువ ప్రతిభావంతులకు ఉగాది పురస్కారాలను అందజేయడం జరుగుతుందన్నారు. గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వాడపల్లి కిరణ్, మ్యూజిక్ డైరెక్టర్ సినీ ప్లే బ్యాక్ సింగర్ నేమాని పార్థసారథి, కాకినాడ స్మార్ట్ సిటీ టెక్నికల్ కోఆర్డినేటర్ కందాళ లక్ష్మీనరసింహ అరుణ్, సోషల్ వర్కర్ ఇంద్రగంటి సూర్య వరాహ నాగేశ్వరి, అక్షర స్కూల్ అధ్యాపకురాలు మరియు గీతా ప్రచాంక సారథి గ్రంధి వీర వెంకట నాగమణి, చార్టెడ్ అకౌంటెంట్ చామర్తి కార్తీక కృష్ణ లను సన్మానిస్తున్నామని ఆయన తెలిపారు. ఉగాది పర్వదిన సందర్భంగా పాల్గొనేవారందరూ సాధ్యమైనంత వరకు సాంప్రదాయ వస్త్రదారణలో రావల్సిందిగా కోరారు.

# అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణా తరగతులు




**అల్లవరం, మేజర్ న్యూస్ :** మండలంలోని గోడిలంక హైస్కూల్‌లో అంగన్వాడీ కార్యకర్తలకు మూడు రోజులు పాటు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు సీడిపిఓ వై.విజయ మంగళవారం తెలిపారు. ఈనెల 24వ తేదీ నుంచిశిక్షణా తరగతులు ప్రారంభం అయ్యాయని, బుధ వారం ముగుస్తాయని సిపిడిఓతెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ భీ,పడాయి భీ,ఆదర్శ శీల, నవచేతన కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో సూపర్వైజర్లు వెంకటలక్ష్మి,ఎస్.కె.ఉన్నిషా,అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాకినాడలో గణనీయమైన వృద్ధిదిశగా స్విగ్గీ బోల్ట్ సేవలు

## - ఆహార పంపిణీలో అగ్రగామిగా స్విగ్గీ బోల్ట్


**కాకినాడ,మేజర్‌న్యూస్** : ప్రముఖ మార్గదర్శిక అన్ డిమాండ్ సౌలభ్య వేదిక స్విగ్గీ యొక్క వినియోగదారుల ప్రత్యేకమైన బోల్ట్ సేవలు కాకినాడలో గణనీయమైన వృద్ధిని సాధించినట్లు స్విగ్గీలోని ఫుడ్ మార్కెట్ ప్లేస్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ సిధార్థ్ భకూ తెలిపారు.స్విగ్గీ యొక్క శీఘ్ర ఆహార డెలివరీ సేవ బోల్ట్ కాకినాడ నగరంలో పెద్ద ఎత్తున వృద్ధిని నమోదుచేసిందన్నారు.నగరంలోని ప్రజలుఆహాం పంపిణీకి సంబంధించి నెలనెలకు ఆర్డర్‌వృద్ధిని27శాతంబోల్ట్ సాధించిందన్నారు. ఫుడీస్ అల్పాహారం,భోజనం,స్నాక్స్, డిన్నర్, అర్ధరాత్రి కాటుతో విస్తరించి ఉన్న 3,000కి పైగా వస్తువుల నుండి ఎంచుకోవచ్చు అన్నారు.బోల్ట్ బై స్విగ్గీ 10 నిమిషాల్లో పంపిణీ చేసిన తాజా ఆహారాన్ని వాగ్దానం చేస్తుందని, ఇప్పటికే 50శాతం కాకినాడ రెస్టారెంట్లు ఇప్పటికే బోల్ట్‌లో భాగస్వామ్యం అయ్యాయన్నారు. అల్పాహారం, భోజనం, స్నాక్స్, విందు అర్ధరాత్రి కూడా అగ్ర వేగంతో పంపిణీ చేయబడిన అనేక వస్తువుల నుండి ఆహార పదార్థాలు ఎంచుకోవచ్చునని చెప్పారు. ముఖ్యంగా భోజన ఆర్డర్లు మొత్తం బోల్ట్ ఆర్డర్‌లలో 39 శాతం, తరువాత విందు 33 శాతం వద్ద ఉంటుందన్నారు. స్విగ్గీ యొక్క బోల్ట్ కేవలం వేగం గురించి మాత్రమే కాకుండా,రెస్టారెంట్లు ఆప్టిమైజ్ చేసిన వర్క్‌ఫ్లోలు, తగ్గిన వేచి ఉన్న సమయాలు పునరావృత ఆర్డర్‌లలో పెరుగుదలను చూస్తున్నాయని చెప్పారు.

ప్రఖ్యాత స్థానిక బ్రాండ్లు యాతి రెస్టారెంట్ మరియు శ్రీనివాసా ప్యూర్ వెజ్ బోల్ట్‌ను ప్రభావితం చేస్తున్నాయని,వారి రోజువారీ ఆర్డర్‌లలో వేగంగా స్కేల్-అప్‌ను చూశాయన్నారు. బోల్ట్‌ను క్లిష్టమైనరెవెన్యూ డ్రైవర్‌గా బలోపేతం చేశామన్నారు.

ఎప్పటికప్పుడు ప్రాచుర్యం పొందిన బిర్యానీ అయినా లేదా ప్రసిద్ధ చేప పులుసు అయినా, తాము కాకినాడ నగరంలోని వినియోగదారులకు ప్రియమైన వంటలను మరింత అందుబాటులో ఉన్నామనీ చెప్పారు. స్విగ్గీ చేత బోల్ట్‌తో అనుభవం గురించి, కాకినాడా, యాతి రెస్టారెంట్ అయిన శ్రీధర్ గాడ్డే, శ్రీ శ్రీనివాస ప్యూర్ వెజ్ రెస్టారెంట్ హెడ్ రాజశేఖర్ చంద్రూ స్విగ్గీ చేత బోల్ట్ భాగస్వామ్యం చేయడం, వారి 10 నిమిషాల డెలివరీ ఫీచర్‌తో, తక్కువ సమయంలో తాము ఆర్డర్‌లలో గొప్ప వృద్ధిని చూశామని చెప్పారు.

# నవోదయకు విద్యార్థులు ఎంపిక





**సామర్లకోట,మేజర్‌న్యూస్** : జవహర్‌నవోదయవిద్యాలయ మంగళవారం ప్రకటించిన నవోదయ 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలలో సామర్లకోట మండలం జి మేడపాడు గ్రామంలోని గాంధీ గ్రామ్ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆకుల సుకుమార్, జామి బాల శ్రీసాయి రోషిత్‌లు ఎంపికయ్యారు. ప్రాథమికంగా నవోదయ పాఠశాలలో విద్యాబ్యాశానికి వారు ఎంపికైనట్టు మండల విద్యాశాఖధికారి వై శివరామ కృష్ణయ్య తెలిపారు. నవోదయ కి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

# కోకో కాయలు, కోకో గింజలతో రైతుల ధర్నా




**కొవ్వూరు,మేజర్‌న్యూస్** : కోకో గింజల కొనుగోళ్ళను కంపెనీలు నిలిపివేయడం వలన కోకో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కొవ్వూరు ఆర్డీవో కార్యాలయం వద్ద కోకో కాయలు, కోకో గింజలతో ధర్నా నిర్వహించారు. రైతులు వద్ద ఉన్న కోకో గింజలను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆదుకోవాలంటూ కోకో రైతులు నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడారు. గత నెల రోజులుగా కోకో రైతులు కోకో గింజలు కొనుగోలు,ధర సమస్యలపై రోడ్లెక్కి ఆందోళన చేస్తున్నా పట్టించుకోకపోవడం అన్యాయమని విమర్శించారు .ఈ సమస్యలపై అధికారులు, ప్రభుత్వం కంపెనీలతో మాట్లాడినా కోకో గింజలు కొనుగోలు కంపెనీలు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. అన్ సీజన్లో కోకో గింజలు కొనుగోలు చేయకపోవడం తగదన్నారు. కోకో తోటలు కౌలుకు తీసుకున్న కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం కోకో గింజలకు ధర ఇవ్వడం లేదన్నారు. నష్టపోయి అప్పులు పాలవుతున్న కోకో రైతులకు ఆత్మహత్యలే శరణ్యం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తగిన పరిష్కారం చూపకుండా మరింత ఆలస్యం చేస్తే కోకో రైతులు మరింతగా నష్టపోతారని చెప్పారు. కంపెనీలు రైతులను భయపెట్టి రోజురోజుకీ ధర తగ్గించి వేస్తున్నాయన్నారు. కిలో కోకో గింజలకు గత నెల రోజుల క్రితం రూ.650 ఉంటే ఆధరను రూ 550,ఆపై రూ.500 తగ్గించి వేస్తూ రైతులను ఇబ్బందులు గురి చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.అన్ సీజన్ గింజలను రూ.200 నుండి రూ. 240 కే కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. కోకో గింజలను పచ్చళ్ళు పట్టుకోండి అంటూ కొన్ని కంపెనీల ప్రతినిధులు హేళన చేస్తూ రైతులను అవమానించడం దుర్మార్గమన్నారు. రైతులు ఎంతో కష్టపడి కోకో గింజలను ఉత్పత్తి చేస్తున్నారని చెప్పారు.కిలో కోకో గింజలకు రూ.900 ధర కల్పించకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. ఈ పరిస్థితులలో ప్రభుత్వమే రంగంలోకి దిగి కోకో రైతుల వద్ద ఉన్న కోకో గింజలను వెంటనే కొనుగోలు చేయాలని, ధరల స్థిరీకరణ నిధి పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. విదేశీ కోకో గింజలు దిగుమతులు నిలుపుదల చేయాలన్నారు. కోకో గింజలకు కనీస మద్దతు ధర ప్రకటించాలన్నారు.

ఉద్యాన శాఖ నుండి రావాల్సిన సబ్సిడీ బకాయిలు అందించాలన్నారు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం. సుందర బాబు మాట్లాడుతూ కోకో రైతుల ధర్నాకు సంఘీభావం ప్రకటించారు. అనంతరం కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత కు కోకో రైతులు తమ డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈవిషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కోకో రైతుల సంఘం నాయకులు ఆలపాటి శ్రీధర్, సంగీత నాగరాజు, ఆకుల మోహనరావు,బిక్కినకృష్ణ, జి.శ్రీమన్నారాయణ, ఎంవివి సత్యనారాయణ, కొవ్వూరు, చాగల్లు, దేవరపల్లి, నిడదవోలు, గోపాలపురం, నల్లజర్ల మండలాల కోకో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 14మందిపై బైండోవర్ కేసు నమోదు

**జగ్గంపేట, మేజర్‌న్యూస్** : జగ్గంపేట సర్కిల్ పరిధిలోని కిర్లంపూడి, జగ్గంపేట, గండేపల్లి మండలాల్లో రౌడియిజానికి పాల్పడుతున్న 14మందిని ఆయా మండలాల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ కోర్టులో మంగళవారం హాజరుపరిచినట్లు జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్ తెలిపారు. ఈమేరకు వారిపై సత్ ప్రవర్తన కొరకు బైండోవర్ ఓపెన్ చేయడం జరిగిందన్నారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ రౌడీయిజానికి పాల్పడితే చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.



# స్కూల్ బస్సులు, వ్యాన్లు సేఫ్టీ, సెక్యూరిటీ జాగ్రత్తలు పాటించాలి

## –జగ్గంపేట సీఐ వైఆర్ కె.శ్రీనివాస్



**జగ్గంపేట,మేజర్‌న్యూస్** : జగ్గంపేట పోలీస్ సర్కిల్ పరిధిలోని జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి మండలాల్లోని అన్ని విద్యా సంస్థలు (పాఠశాలలు, కాలేజీలు) బస్సులు, వ్యాన్లు తదితర వాహనాలు సేఫ్టీ, సెక్యూరిటీ జాగ్రత్తలు పాటించాలని జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్ సూచించారు. వెహికల్ ఫిట్నెస్, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ సర్టిఫికెట్లు ఉండాలని, డ్రైవర్ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, డ్రైవర్ మినిమం ఐదు సంవత్సరాల అనుభవజ్ఞుడై ఉండాలన్నారు. వీటిని ఎప్పటికప్పుడు పరిశీలించాల న్నారు.ఇటీవల కాలంలో జగ్గంపేట మండలంలో రెండుస్కూల్ బస్సులు ప్రమాదానికి గురయ్యాయన్నారు. విద్యార్థులు చిన్నపాటి గాయాలతో బయటపడ్డా రని యాజమాన్యాలు ఎప్పటికప్పుడు వాహనాలపై దృష్టిపెట్టాలన్నారు. అతివేగంగా బస్సులునడప రాదని, నిర్లక్ష్యంగా ఫోన్ మాట్లాడుతూ, పాటలు వింటూ వాహనాలు నడిపితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ఆటోలో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించి పాఠశాలలకు తరలిస్తే ఊరుకునేది లేదని సీఐ పేర్కొన్నారు.

# 'పోషన్ భి పడాయి భి'పై అంగన్వాడీలకు శిక్షణ కార్యక్రమం



**ఎటపాక,మేజర్‌న్యూస్:** పౌష్టికాహారంపై దృష్టి సారించడం తోపాటు, ప్రీస్కూల్ విద్య నాణ్యతను మెరుగు పరచడానికి అంగన్వాడీ కార్యకర్తలకు అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాకలో గల కేజీబీవీ పాఠశాలలోపోషన్ భి పడాయి భి శిక్షణకార్యక్రమాన్ని సీడీపీఓ విజయగౌరి ఆధ్వర్యంలో, అంగన్వాడీసూపర్వైజర్ రాధ నేతృత్వంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మొదటి రెండు బ్యాచ్‌లకు గతంలో నిర్వహించగా, మూడో బ్యాచ్ 36 మంది అంగన్వాడీ కార్యకర్తలకు రాష్ట్రస్థాయి మాస్టర్ ట్రైనర్స్ (ఎస్ఎల్ఎంటి)ల ద్వారా పౌష్టికహారం ప్రాముఖ్యత, నవచేతన మోడల్ గృహ సందర్శనలు, ఆదర్శిలా ప్రిస్కూల్ విద్య, గ్రోత్ మానిటరింగ్, అభివృద్ధి డోమైన్స్ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సీసీఈపై మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్, నేషనల్ ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ కరికులమ్ (3-6 సంవత్సరాలు) 2024, నేషనల్ ఎర్లీ చైల్డ్ హుడ్ స్టిమ్యులేషన్ ఫ్రేమ్ వర్క్ (పుట్టుకనుండి 3 సంవత్సరాలు)2024 యొక్క సిఫార్సులకు అనుగుణంగా శిక్షణ ప్రణాళిక చేయబడిందని,అంగన్వాడీలలో విద్యనాణ్యతనుమెరుగు పరిచేలక్ష్యంతో ఫోషన్‌భి పడాయిభి శిక్షణజరుగుతుందని,ఏ ఆటంకా లు లేకుండా 3 రోజుల శిక్షణ పూర్తి చెయ్యాలని, అంగన్వాడీ కార్యకర్తలు అందరూ హాజరై శ్రద్ధగా ట్రైనింగ్ శిక్షణలో పాల్గొని ఈ శిక్షణ కార్యక్రమం విజయవంతం చెయ్యాలని అంగన్వాడీ సూపర్వైజర్ రాధ కోరారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ పి.విజయగౌరీ, పర్యవేక్షణ అధికారులు ప్రియాంక, అంగన్వాడి సూపర్వైజర్ రాధ, పార్వతి, బీపీసీ రమణమ్మ, యూడీసీ మురళి,ఐసీడీఎస్ రవి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యమ్ యాప్‌లో పరిశ్రమల రిజిస్ట్రేషన్‌కు ఆహ్వానం

**పాలచేర్ల ఆటో నగర్‌లో మార్చి 26 బుధవారం రిజిస్ట్రేషన్ నమోదు కార్యక్రమం - డిఐఒ - శ్రీవనిధర్ రామన్**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఉద్యమ్ (యాప్)లో పరిశ్రమల రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పరిశ్రమల అధికారి శ్రీవనిధర్ రామన్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఇప్పటికే సచివాలయం సిబ్బంది ద్వారా సర్వే పక్రియ ప్రారంభమైనట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ కోసం మార్చి 26 బుధవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆటో నగర్, పాలచెర్ల, రాజానగరం మండలం లో నమోదు పక్రియ కు ఏర్పాట్లూ చేస్తున్నట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ కోసం అర్హులైన అభ్యర్థులు ఫోన్ నంబర్, పాన్ కార్డు, ఆధార్, బ్యాంక్ బుక్ జెరాక్స్ కాఫీలతో హాజరుకావాలని తెలిపారు. ఆసక్తిగల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# 50 శాతం వడ్డి రాయితీని సద్వినియోగం చేసుకోవాలి



**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పురపాలక సంఘ పరిధిలోని ఇంటి పన్నులు, ఖాళీ స్థలాల పన్నులు సకాలంలో మొదటి ఆర్థిక సంవత్సరానికి, జూన్ నెలాఖరులోపు రెండవ ఆర్థిక సంవత్సరానికి, డిశంబర్ నెలాఖరులోపు పన్ను చెల్లించిని యెడల 2శాతం వడితో పన్ను చెల్లించవలసి ఉంటుందని,అయితే పన్ను చెల్లింపుదారుల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు పురపాలక సంఘాలలో పేరుకుపోయిన పన్ను బకాయిలు వసూళ్ళు మెరుగుపరుచుటకు, ఆస్థి పన్ను మరియు ఖాళీ స్థలాల పన్నుల బకాయిలను మార్చ్ 31లోపు ఒకేసారి ఏకమొత్తంలో చెల్లింపు చేసినట్లయితే చెల్లింపుదారులకు వడ్డి 50శాతం రాయితీ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జిఓ జారీ చేసిందని, మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆస్థి మరియు ఖాళీ స్థలాల పన్నుల బకాయిలను అనగా ఈ ఆర్థిక సంవత్సరం వరకు ఉన్న బకాయిలు (ఏరియర్), ఈ ఆర్థిక సంవత్సరం పన్ను బకాయిలను(కరెంట్)50శాతంవడ్డితో ది.31-3-2025లోపు ఒకేసారి ఏకమొత్తం చెల్లించి, మిగతా 50శాతం వడ్డి రాయితీని పొందవచ్చునని కమీషనర్ తెలిపారు. ఈ సదుపాయం ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే పన్ను బకాయిలు లేకండా వడ్డి కట్టినవారందరికి కూడా వర్తించునని, సదరు వడ్డిలో 50శాతం రాయితీ రాబోవు ఆర్థిక సంవత్సరం పన్నులకు జమ కాబడునని ఆమె తెలిపారు. కావున ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని పురపాలక సంఘంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆమె కోరారు.

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లను ధరించండి

**-రైతులకు, గ్యాస్ డెలివరీ బాయ్స్‌కి ఉచితంగా హెల్మెట్లు పంపిణీ ...**



**కొత్తపేట,మేజర్‌న్యూస్:** ద్విచక్ర వాహనాన్ని నడిపే వారందరూ తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని కొత్తపేట డిఎస్పీ ఎస్.మురళి మోహన్ అన్నారు. ఇండియన్‌రెడ్‌క్రాస్‌సొసైటీ సహకారంతో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ఆదిత్య కిరణ్ ఆధ్వర్యంలో మంగళవారం హెల్మెట్స్ పంపిణి చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఎస్పీ మురళీ మోహన్,జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కోరుకొండ సత్య నారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూహెల్మెట్లు ధరించని కారణంగా ప్రమాద సమయంలో గాయాలు ఎక్కువగా తగిలే అవకాశం ఉందని తెలిపారు.ప్రస్తుత పరిస్థితుల్లో పలువురు వాహనదారులు దూరప్రాంతాలకుద్విచక్రవాహనాలపైప్రయాణాలు చేస్తున్నారని,అలాంటి వారు తప్పకుండా హెల్మెట్లను ధరించాలన్నారు. అనంతరం వారి చేతుల మీదగా అరటి గెలలు తరలించే రైతులకు,గ్యాస్ డెలివరీ చేసే వ్యక్తులకు మరియు నర్సులకు హెల్మెట్లను ఉచితంగా అందజేశారు.ఈకార్యక్రమంలో బోనం రాజు,పట్నాల రమణ గుర్రం రామకృష్ణ, టి.ఎస్.ఎన్ రెడ్డి,తమ్మన సాయి ప్రసాద్,గమీడి శ్రీనివాస్, ఎస్.భీమేశ్వం`రావు,ఫీల్డ్ కోఆర్డినేటర్ రత్నం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత కళ్లజోళ్లు పంపిణీ



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** కిరణ్ కంటి ఆసుపత్రి కాకినాడ వారి ఆధ్వర్యంలో పిఠాపురం ఆర్ఆర్‌బి హెచ్ఆర్ పాఠశాలనందు 35 మంది విద్యార్థులకు మంగళ వారం ఉచిత కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. పాఠశాల విద్యార్థులకు గతంలో కంటి పరీక్షలు నిర్వహించామని, కళ్ళ జోళ్ళు అవసరమైన 35మంది విద్యార్థులకు మంగళవారం ఉచిత కళ్ళజోళ్ళు పంపిణీ చేయడం జరిగిందని సంస్థ ప్రతినిధి సత్యనారాయణ తెలిపారు.పద్మశ్రీ అవార్డు గ్రహీత సంకురాత్రి ఫౌండేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ రావుకి విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ లక్ష్మణరావు, వైస్ చైర్మన్ భవాని, వార్డు కౌన్సిలర్లు రాయుడుశ్రీనివాస్, అల్లవరపు నగేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. ఏ.వి.రామకృష్ణ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గోపవరం పాఠశాలలో నాడు-నేడు పనులు పూర్తి చేయాలి





**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరం మండలం తామరపల్లి పంచాయతీ గోపవరం ఎంపీపీస్కూల్‌లో నాడు-నేడు కార్యక్రమంలో చేపట్టిన నిర్మాణ పనులు అధికారులు వెంటనే పూర్తి చేయాలని ముసురుమిల్లి ఎంపీటీసీ సభ్యులు వంశీ కుంజం విజ్ఞప్తి చేశారు. గోపవరం ఎంపీపీ పాఠశాలను ముసురుమిల్లి ఎంపీటీసీ సభ్యులు వంశీ కుంజం మంగళవారం సందర్శించారు. ఈసందర్భంగా ఆయన పిల్లలతో మాట్లాడుతూ ఎండాకాలం ప్రారంభం అయినందున అందరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా పిల్లల విద్యా అభ్యాసం ఎలా ఉందో తెలుసుకొని, పాఠశాల గదిలో పలు చిత్రాలు చూపిస్తూ ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిల్లలకు స్వీట్స్ పంచి, ఎండాకాలం అందరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈసందర్భంగా పిల్లలతో కలిసి ఎంపీటీసీ వంశీ భోజనం చేసి, నాణ్యత పరిశీలించారు. తర్వాత మధ్యలో నిలిచిపోయిన పాఠశాల భవనం పరిశీలించి నాడు-నేడు ద్వారా పనులు సగం జరిగి ఆగిపోవడంతో సిమెంట్ బస్తాలు మొత్తంగడ్డ కట్టి పోయాయని పరిశీలించారు. మండల సర్వసభ్య సమావేశంలో సంబంధిత అధికారులు దృష్టికి ఈ విషయం తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పన్ను ఏక మొత్తంలో చెల్లిస్తే వడ్డీలో 50% రాయితీ

**– పిఠాపురం మున్సిపల్ కమిషనర్ నామ కనకారావు**



**పిఠాపురం, మేజర్‌న్యూస్ :** పన్ను చెల్లింపుదారుల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు మరియు పురపాలక సంఘాలలో పేరుకుపోయిన పన్ను బకాయిల వసూలు మెరుగు పరుచుటకు, ఆస్తిపన్ను మరియు ఖాళీ స్థలాల పన్ను బకాయిలను 31.03.2025 లోపు ఒకేసారి ఏకమొత్తంలో చెల్లింపు చేసినట్లయితే, అట్టి చెల్లింపుదారులకు వడ్డీ 50% రాయితీని కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 25 మార్చి 2025 తేదీన జీవో ఎం.ఎస్.నెం.46 ఉత్తర్వులు జారీ చేసిందని పిఠాపురం మున్సిపల్ కమిషనర్ నామ కనకారావు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. పురపాలక సంఘ పరిధిలోగల ఇంటిపన్ను, ఖాళీ స్థలాలపై పన్నులు సకాలంలో అనగా మొదటి అర్థ సంవత్సరానికి జూన్ నెలఖారు లోపు మరియు రెండవ అర్థ సంవత్సరానికి డిసెంబర్ నెలాఖరు లోపు పన్ను చెల్లించని యెడల 2% వడ్డీతో కలిపి చెల్లించవలసి ఉంటుందని పేర్కొన్నారు. ఈ ఆదేశాల ప్రకారం ఆస్తి మరియు ఖాళీ స్థలాల పన్ను బకాయిలను అనగా ఈ ఆర్థిక సంవత్సరం వరకు ఉన్న బకాయిలు మరియు ఈ ఆర్థిక సంవత్సరం పన్ను బకాయిలను 50% వడ్డీతో ది. 31 మార్చి 2025 లోపు ఒకేసారి ఏకమొత్తంలో చెల్లించి మిగతా 50% వడ్డీ రాయితీని పొందవచ్చన్నారు. సదుపాయం ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే పన్ను బకాయిలు లేకుండా వడ్డీ కట్టిన వారందరికీ కూడా వర్తిస్తుందని, సదరు వడ్డీలో 50 శాతం రాబోవు ఆర్థిక సంవత్సర పన్నులకు జమ కాబడునని తెలిపారు. కావున ప్రభుత్వం వారు కల్పించిన ఈ సదవకాశాన్ని పిఠాపురం మున్సిపల్ పరిధిలో గల ప్రజలు వినియోగపరుచుకుని మీ యొక్క ఆస్తి మరియు ఖాళీ జాగా పన్ను బకాయిలని 50శాతం వడ్డీతో ఒకే సారి ది.31 మార్చి 2025 లోపు చెల్లించి పిఠాపురం పురపాలక సంఘ అభివృద్ధిలతో పాలు పంచుకోవాలిసిందిగా కొరడమైనదని పేర్కొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన వెంకన్న అధ్యయనోత్సవాలు




**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :**25నుండి29 వరకు జరగనున్న కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి అధ్యయనోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వేకువజామున స్వామి వారికి నదీ జల సంగ్రహణం, ద్రవిడ వేద పారాయణం పండితులు ఘనంగా నిర్వహించారు. అనంతరం పల్లకి సేవ గ్రామోత్సవ కార్యక్రమాన్ని బ్యాండ్ మేళ తాళాలతో ఘనంగా నిర్వహించారు. ఏర్పాట్లను డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు, సిబ్బంది పర్యవేక్షించారు.

## ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఫార్మ్.డి విద్యార్థులు వరల్డ్ టిబి డే అవగాహన సదస్సు



**గండేపల్లి,మేజర్‌న్యూస్ :** ఆదిత్యకాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఫార్మ్.డి విద్యార్థులు వరల్డ్ టి.బి. డే సందర్భంగా జి. ఎస్. ఎల్ హాస్పిటల్‌లో అవగాహన సదస్సు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డా.కె.రవిశంకర్ తెలియజేసారు. ఈ సందర్భంగా రోగులకు క్షయ వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మందులు ఏ విధంగా తీసుకోవాలి తదితర విషయాలను వివరిస్తూ. తప్పనిసరిగా పౌష్టికఆహారాన్నితీసుకోవాలి అని సూచించారు. క్షయ వ్యాధి పూర్తిగా నయంచేయగలిగే వ్యాధి అని భయ పడాల్సిన అవసరం లేదు, సరైన సమయానికి పరీక్షలు చేయించుకుని , మందులు వాడటం వలన అరికట్టవచ్చు అని, వ్యాధి సోకిన తర్వాత ఆందోళన పడిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకుని సక్రమంగా మందులు వాడటం మంచిది, వ్యాధి సోకిన వారు తమ నుంచి ఇతరులకు వ్యాధి సోకకుండా మాస్క్ ధరించటం బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మివేయడం లాంటివి చేయకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి అని తెలిపారు. ప్రతీ ప్రభుత్వ ఆసుపత్రులలో క్షయ వ్యాధి పరీక్షలు జరిపి ఉచితంగా మందులు అందిస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అంజు అబ్రహం, వినీల, ఫార్మ్.డి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ చవ్వాకుల హిమబిందు పుట్టినరోజు వేడుకలు



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** అరుణ హాస్పిటల్ అధినేత డాక్టర్ చవ్వాకుల శేషగిరిరావుసతీమణి డాక్టర్‌చవ్వాకుల హిమ బిందు పుట్టినరోజు సందర్భంగా కాకినాడ జిల్లా పి.ఎం.పి నాయకులు అరుణ హాస్పిటల్ నందు కలసి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసినారు. పిఎంపి కాకినాడ జిల్లా అధ్యక్షులు కె.ఎస్.ప్రసాద్, కాజులూరు కరపమండల అధ్యక్షు లు జె.వి.వి.సూర్యనారాయణమూర్తి, సెక్రెటరీ ఆర్.వినాయక కుమార్, పీఎంపీ సీనియర్ నాయకులు కె.ఎస్.ఎన్.బాబు, కాకినాడటౌన్‌అధ్యక్షులు సిహెచ్.ఏడు కొండలు,సెక్రెటరీ కే.శ్రీనివాస్, రెహమాన్ షరీఫ్, కోశాధికారి రవికుమార్, పి.వీరభద్రరావు,ఎస్. సుబ్రహ్మణ్యం ఉన్నారు.

## ఘనంగా జనసేన పార్టీ నాయకులు

# ఆకుల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



- ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్

**కాకినాడ, మేజర్‌న్యూస్** : జనసేన పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక 38వ డివిజన్ ఇన్‌చార్జ్ ఆకుల శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా ఆయన అభిమానులు భారీ ఎత్తున వేడుకలు నిర్వహించి కేక్ కటింగ్ చేయించారు. ఈ సందర్భంగా నగరానికి చెందిన ప్రముఖ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది సారధ్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి రక్త పరీక్షలు, వైద్య పరీక్షలు చేపట్టి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. అలాగే నేత్ర పరీక్షలు నిర్వహించి దృష్టి లోపాలకు కళ్ళాద్దాలు అవసరం, శస్త్ర చికిత్స ఆవశ్యకత తెలియజేశారు. అలాగే ప్రముఖ దంత ఆసుపత్రి పార్థ కు చెందిన వైద్యులు తమ సేవలు ఉచితంగా అందజేశారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతా జనసేన పార్టీ క్రమశిక్షణకు, సామాజిక సేవే లక్ష్యంగా ముందుకు సాగుతుందని అన్నారు.రాష్ట్రంలో ఏ కార్యకర్త ఇంట్లో ఏ కార్యక్రమం జరిగినా అది సమాజానికి ఉపయోగపడే విధంగా రూపకల్పన చేసుకోవడం ఒక్కజనసేన పార్టీకి మాత్రమే సాధ్యమవు తుందని తెలిపారు. ముఖ్యంగా స్థానిక 38వ డివిజన్ నాయకులు ఆకుల శ్రీనివాస్ సామాజిక సేవాఈ కార్యక్రమంలో కార్యక్రమాలు చేపట్టడంలో ముందుంటారని తెలిపారు. ఈసారి జన్మదిన వేడుకల్లో భారీ ఎత్తున వైద్య శిబిరం, అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. అనంతరం ఆకుల శ్రీనివాసుకు జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు.ఈ కార్యక్రమంలో చోడిశెట్టి శ్రీమన్నారాయణ, వాడ్రెవు లోవరాజు, బడే వేంకట కృష్ణ, బండి సుజాత, రచ్చ ధనలక్ష్మి, దీప్తి, బోడపాటి మరియా తదితరులు ఉన్నారు.

# రోడ్డుపై గుట్టలు తొలగించరూ

**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** సామర్లకోట పట్టణ పరిధిలో ఇటీవల నిర్మించిన కల్వర్టుల ప్రాంతంలో మట్టి గుట్టలు తొలగించకపోవడంతో ప్రజలు ప్రమాదాలు బారిన పడుతున్నారు. కల్వర్టుల నిర్మాణం జరిగి నెలలు గడుస్తున్న మున్సిపల్ సిబ్బంది మట్టిగుట్టలను తొలగించక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సామర్లకోట పట్టణంలోని నెంబర్ టు మార్కెట్లో విగ్నేశ్వర థియేటర్ కి వెళ్లే ప్రాంతం వద్ద కల్వర్ట్ నిర్మాణ పనుల సమయంలో తవ్వి రోడ్డుకు అడ్డుగా వేసిన మట్టి గుట్టలు, స్థానిక నీలమ్మ చెరువు వద్ద తోట గోపాలకృష్ణ ఉన్నత పాఠశాలకు వెళ్లే మూడు రోడ్ల కూడలిలో, పాఠశాల గేటు వద్ద కల్వర్ట్ నిర్మాణం చేపట్టేందుకు ఏర్పాటుచేసిన మెటీరియల్ వ్యర్ధాలు, తొలగించకపోవడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అలాగే సామర్లకోట-ఉండూరు ప్రధాన రహదారిలో కొద్ది నెలల క్రితం పట్టణ ప్రజలకు త్రాగునీరు సరఫరా చేసే ప్రధాన పైప్లైన్ కు లీకులు ఏర్పడగా దానికి రిపేర్లు చేపట్టే క్రమంలో రోడ్డుకు మధ్యలో ఏర్పాటు చేసిన బారికేడ్ లను తొలగించకుండా వదిలిపెట్టారు. దానితోపాటు పైప్లైన్ నిర్మాణ ప్రాంతంలో గోతులు ఇసుకతో కప్పి వేసి



తారు రోడ్డు గాని, సిసి రోడ్డు గానీ నిర్మించకుండా వదిలిపెట్టడంతో రాత్రి సమయాల్లో ఆ రోడ్డున ప్రయాణించే వాహనదారులు గోతిలో పడి గాయాల పాలవుతున్నారు. ఈ దృశ్యాలు నిత్యం మున్సిపల్ అధికారులకు సైతం దర్శనమిస్తున్నా వారు వాటిని పట్టించుకోకపోవడంతో ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. తక్షణమే అవరోధంగా ఉన్న మట్టి గుట్టలను తొలగించి ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# అలేఖ్యకు ఉపకులపతి ప్రసాద్ అభినందన



కాకినాడ, మేజర్ న్యూస్ : ఆదిత్య యూనివర్శిటీలో ఈనెల 21వ తేదీన నిర్వహించిన జిల్లా స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్-2025 పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) లోని ఎంసిఏ ఆఖరి సంవత్సరం విద్యార్థిని జి.ఎన్.ఎస్.అలేఖ్యను ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్కె.ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు. మంగళవారం ఉదయం విసి ఛాంబర్ నందు రాష్ట్రస్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ -2025 పోటీలకు ఎంపికైన జి.ఎన్.ఎస్.అలేఖ్యను అభినందించి రాష్ట్రస్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవ్వాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్కె.ప్రసాద్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికత నుండి ప్రేరణ పొందిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్‌లో యువత భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఈకార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంద న్నారు. వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ అనేది యువత జాతీయ స్థాయి చర్చలలో పాల్గొనడానికి మరియు వికసిత్ భారత్-2047 కోసం విజన్ డాక్యుమెంట్ రూపొందించేందుకు ఒక మంచి వేదిక అన్నారు. ఇది నాయకత్వం, పౌర భాగస్వామ్యాన్ని, విధాన చర్చలను ప్రోత్సహించడంతో పాటు కీలకమైన జాతీయ సమస్యలపై విద్యార్థులు చర్చించేందుకు వీలు కలుగుతుందన్నారు. ఈనెల 28వ తేదీన గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్శిటీలో జరగనున్న రాష్ట్ర స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్-2025 పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చాలన్నారు.ఈ కార్యక్రమంలో యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్ (అకడమిక్స్) ప్రొ.జివిఎస్ఆర్.దీక్షితులు, జెఎన్‌టియుకె ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డా.జి.శ్యామ్‌కుమార్, యుసిఇకె ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.వి.ఎస్.వి.కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

## బి.ఎన్.సిహెచ్.వి.చక్రవర్తికి జెఎన్టీయుకె పిహెచ్‌డి



**కాకినాడ, మేజర్‌న్యూస్** : నిపుణుల బృందం సిఫార్సు మేరకు బి.ఎన్.సిహెచ్.వి.చక్రవర్తి సిద్ధాంత వ్యాసం "స్టెబిలిటీ అండ్ పెర్ఫార్మెన్స్ ఇన్వెస్టిగేషన్ ఆఫ్ నోవల్ డబుల్ బూస్ట్ డిసి-డిసి కన్వర్టర్ అండ్ మల్టీలెవెల్ డిసి-ఏసి కన్వర్టర్ ఫర్ ఏ పివి బేస్డ్ మైక్రో గ్రిడ్ అప్లికేషన్స్' జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో లభించినది. బి.ఎన్.సిహెచ్.వి.చక్రవర్తి తన సిద్ధాంత వ్యాసాన్ని విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా. జి.వి.శివ కృష్ణారావు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

# శ్రమదానం చేసిన నన్నయ వీసీ



**రాజానగరం, మేజర్ న్యూస్ :** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ క్యాంపస్ ప్రాంగణంలో నిర్వహించిన శ్రమదాన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో కలిసి ఇటుకలు మోశారు. మంగళవారం యూనివర్సిటీ లోని యూనియన్ బ్యాంక్ పక్కన వాహనాలపార్కింగ్‌కొరకు ప్రాంగణాన్ని శుభ్రపరచే కార్యక్రమాన్ని నిర్వహిం చారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఎన్.ఎస్.ఎస్. యూనిట్ మరియు ఇంజనీరింగ్‌కాలేజ్ ఎన్.ఎస్.ఎస్. యూనిట్ 1 ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రమదాన కార్యక్రమంలో వీసీ పాల్గొని విద్యార్థులతో కలిసి సిమెంట్ ఇటుకలు మోశారు. వీసీ నేరుగా రంగంలోకి దిగి పని చేయడంతో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, యూనియన్ బ్యాంక్ మేనేజర్ మరియు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు చురుగ్గా శ్రమదానంలో పాల్గొన్నారు. చెత్తను వ్యర్థాలను వేరువేసి ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనదే అని గుర్తుచేశారు. విశ్వవిద్యాలయాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని, అందరూ మన క్యాంపస్ అనే భావనతో ముందుకు సాగాలని తెలిపారు. శ్రమదానంలో పాల్గొన్న విద్యార్థులను అభినందిస్తూ ఇంటిలో తల్లిదండ్రులకు సహకరిస్తూ ఉండాలని సూచించారు.

## కస్తూరిబా బాలికల పాఠశాలలో

# అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం



**చింతూరు, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం లోని కస్తూరిబా బాలికల పాఠశాల నందు రానున్న విద్యా సంవత్సరంకి గానూ అడ్మిషన్లకు దరఖాస్తుల చేసుకునే విద్యారిన్లులు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి మంగళవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. రానున్న విద్యా సంవత్సరంకి గానూ పాఠశాలలో 6వ తరగతిలో 40 సీట్లు, 7వ తరగతిలో 2 సీట్లు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో (సిఈసి) గ్రూప్ లో 40 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ఆమె తెలిపారు. ఈ సీట్లు దరఖాస్తును విద్యార్దులు ఆన్లైన్ లో చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం దరఖాస్తు ప్రక్రియ ఈనెల 22వతేది నుండి మొదలు అయిందని, వచ్చే నెల ఏప్రిల్ 11వ తేదీ వరకు గడువు ఉందని, అర్హులైన విద్యార్దులు ఆన్లైన్ సెంటర్ మరియు మీ సేవ కేంద్రాల వద్ద దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు. ఆన్లైన్ చేయని విద్యార్థుల దరఖాస్తులు పరిగణనలోకి తీసుకోవడం ఉండదని ఆమె తెలిపారు.

## సర్వ మానవాళికి అంతిమ దైవ గ్రంథం సందేశం



**అమలాపురం,మేజర్‌న్యూస్** : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గ ముస్లిం సోదరులు మరియు జమియత్ అహ్లే హదీస్ ఆధ్వర్యంలో, జిల్లా జమియత్ అహ్లే హదీస్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఖాన్ అధ్యక్షతన జరిగింది. టీడీపీ కార్యాలయ ఆవరణలో నిర్వహించబడిన సర్వ మానవాళికి అంతిమ దైవ గ్రంథం ఖురాన్ సందేశం అనే ధార్మిక సభలో ప్రధాన వక్త విశాఖపట్నంకు చెందిన షేక్ షరీఫ్ ప్రసంగిస్తూ సర్వ మానవాళి ఒకే జంట సంతానమని మరియు మనందరి సృష్టి కర్త ఒక్కరే అని ఆయన్ని గుర్తించాలని మరియు తద్వారా సామాజిక రుగ్మతలను అరికట్టగలము అనివివరించారు.ఈసభలో ముమ్మిడివరం శాసన సభ్యులు దాట్ల సుబ్బరాజు సభను ఉద్దేశించి మాట్లాడుతూ మన మంతా కలిసి ఉండాలని మరియు ముస్లింలకు ఏసమస్య వచ్చినా నేను వెంటనే స్పందిస్తానని, అసెంబ్లీలో కూడా నియోజకవర్గ ముస్లిం సమస్యలపై మైనారిటీస్ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫారూఖ్‌తో చర్చించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ పి.రాజశేఖర్ హాజరై తన విలువైన సందేశాన్ని అందజేశారు. ఈ సభకు కన్వీనర్‌గా షేక్ అబ్దుల్లా, షేక్ ఇక్తార్ అహ్మద్ వ్యవహరించారు. ఈసభలో టిడిపి నాయకులు తాడి నరసింహారావు, గుత్తుల సాయి, గొలకోటి దొరబాబు, చెల్లి అశోక్,బాలు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణలో ఉత్తమ సేవలకు గుర్తింపు

## - ప్రశంస పత్రాలు, మొమెంటోలతో అభినందించిన జిల్లా జెసి నిషాంతి






**అమలాపురం, మేజర్‌న్యూస్ :** ఖరీఫ్ సీజన్లో ధాన్యం సేకరణ ప్రక్రియను రాష్ట్ర వ్యాప్తంగా ఏ జిల్లాలోనూ జరగని విధంగా విజయవంతం చేసిన సిబ్బంది ఉత్తమ సేవలను గుర్తించి ప్రశంస పత్రాలు మెమొంటోలతో జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి అభినందించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు ఖరీఫ్ సీజన్లో ధాన్యం సేకరణలో సిబ్బంది చూపిన ప్రత్యేక చొరవను అభినందిస్తూ విజయోత్సవ సభను జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగుల కృషిని విజయాలను ప్రతిభను నైపుణ్యాలను గుర్తించి సభను నిర్వహిం చడం జరిగిందన్నారు విధి నిర్వహణలో మంచిగా పనిచేయడానికి ప్రేరణగా ఉద్యోగుల ఉత్పాదక శక్తిని పెంచే దిశగా విజయోత్సవసభను నిర్వహించడం జరిగిందన్నారు. రానున్నరబిసీజన్లో కూడా ఆధునిక విధానాలద్వారా జిల్లాను ముందంజ లో నిలపడానికి ఇదే పందా ను కొనసాగించాలన్నారు కోనసీమ జిల్లాలో ఖరీఫ్ 2024-25 ధాన్యం కొనుగోలు కేంద్రాలు 371 ఆర్ఎస్కేఎస్ ద్వారా జిల్లా వ్యాప్తంగా వ్యవసాయశాఖ, పౌర సరఫరాల శాఖ సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వ హించామన్నారు. మొత్తం 2,27,415 మెట్రిక్ టన్ను ల ధాన్యాన్ని జిల్లాలో 39,180 మంది రైతుల నుండి, అదేవిధంగా 6,090 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కృష్ణా జిల్లా రైతుల నుండి కొనుగోలు చేసి, రూ.523 కోట్లను 48 గంటల లోపే రైతుల ఖాతాలలో నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో విజయవంతంగా సరైన సమయంలో పూర్త యిన ప్రాముఖ్యత గల ప్రక్రియగా ఆమె అభివర్ణిం చారు ఇ-క్రాప్ నమోదు నుంచి మొదలు ధాన్యం కొనుగోలు ప్రక్రియ వరకు లైన్ డిపార్ట్మెంట్ సిబ్బంది కీలక పాత్ర పోషించినందుకు అభినందనలు తెలిపారు. ధాన్యం రక్షణ కొరకు రైతులకు సరఫరా చేసిన తార్పాలిన్లు అంశాన్నిరాష్ట్రస్థాయి పౌరసరఫరాల ఆధికారులు ప్రశంసించి ఈతరహా విధానాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలుకు సంకల్పించారన్నారు. ధాన్యం కమిషన్ నిధులతోనే ఆర్ఎస్కేలలో స్టేషనరీ, తార్పాలిన్లు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. గోను సంచులు, హమాలీలు, రవాణా వంటి సదు పాయాలను ప్రాథమిక సంఘాల ద్వారా అందించి, రైతుల వద్ద నుండి ధాన్యం సేకరించి రైస్ మిల్లులకు తరలించడం మరియు రైతులకు సమయానికి నగదు చెల్లింపు చేయడంలో కీలక పాత్ర పోషించి విజయవంతంగా పూర్తి చేసినందుకు డిసిఒకు అభినందనలు తెలిపారు. జిల్లా సరఫరా అధికారి వారి సిబ్బంది ఇతర అధికారులుధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైనప్ప టినుండి రైస్ మిల్లుల నుండి బ్యాంక్ గ్యారెంటీ సేకరణ, గోను సంచుల సేకరణ, ఆర్ఎస్కె లను రైస్ మిల్లులకు అనుసంధానం చేయడం వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించారన్నారు. అలాగే, రైస్ మిల్లుల వద్ద కస్టోడియన్ అధికారుల ను ఏర్పాటు చేసి, ధాన్యం దిగుమతిలో ఏ విధమైన ఆలస్యం లేకుండా చూసి, మిల్లుల్లో తనిఖీ కార్యక్రమాలు చేపట్టి, రైస్ మిల్లర్లు సమయానికి స్పందించి, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు, సేకరణ ప్రక్రియ విజయ వంతంగా నిర్వహించినం దుకు హృదయపూర్వక అభినందనలు తెలియ జేస్తున్నాను..

జిల్లా సివిల్ సప్లైస్ మేనేజర్ వారి సిబ్బంది సహాయ మేనేజర్లు, కార్యాలయ సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్లు, కలసి, రైతు పొలం వద్ద నుండే ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించి, 371 ఆర్ఎస్కె లలో నియమించబడిన సిబ్బందికి శిక్షణ తరగతుల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పాటించవ లసిన నియమాలు, విధానాలపై అవగాహన కల్పించి ఆర్.ఎస్.కె సిబ్బందికి అవసరమైన సదుపాయాలన్నింటినీ, తేమ శాతం, అనాలిసిస్ కిట్లు అంద జేయడంతో పాటు, రైతులకు ధాన్యం కొనుగోలు విధానం అర్థ మయ్యేలా కరపత్రాలు బ్యానర్లు ఆర్ఎస్కే ల వద్ద ఏర్పాటు చేశారని, రైతులకు అవసరమైన గోను సంచులు, రవాణా కోసం వాహనాలను సిద్ధం చేయడంతో పాటు, ధాన్యంలో తేమ తరుగులో ఏ విధమైన లోపాలు లేకుండా, జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ సమర్థవంతంగా పర్యవేక్షించిందన్నారు. నిర్దేశించిన 48 గంటల లోపే రైతుల ధాన్యానికి సంబంధించిన నగదు నేరుగా వారి ఖాతాల్లో జమయ్యేలా చర్యలు చేపట్టారన్నారు. రైస్ మిల్లులకు తరలించిన ధాన్యాన్ని నిర్ణీత సమయానికి 100% సీఎంఆర్ రూపంలో పూర్తిచేసి, బియ్యం రూపంలో బఫర్ గోదాములకు తరలించి, రాష్ట్రంలోనే ప్రథమ స్థానాన్ని సాధించిన జిల్లా మేనేజర్ మరియు సిబ్బందికి హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్, జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసుబాబు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ బాల సరస్వతి, సహాయ మేనేజర్ నాగేశ్వరరావు, డిసిఓ ఎస్.మురళీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## మాతృశ్రీ గడి బాపనమ్మ అమ్మవారి

# జాతర మహోత్సవాలు ప్రారంభం





### - ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు

**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలోని సీతపల్లి మాతృశ్రీ గడి బాపనమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు మంగళవారం నుండి ప్రారంభమైయ్యాయి. ఏజెన్సీ ప్రజల ఆరాధ్య దైవమైన మాతృశ్రీ గడి బాపనమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఈనెల 25 నుండి 29వ తేదీ వరకు ఐదు రోజులు పాటు ఘనంగా నిర్వహించడానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. సీతపల్లి గ్రామ దేవత మాతృశ్రీ గడిబాపనమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు సందర్భంగా రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, ఆమె భర్త మఠం విజయభాస్కర్ ఇరువురు కలిసి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, సాంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ మర్యాదలతో అర్చకులు వారికి స్వాగతం పలికారు. రంపచోడవరం మండలం సీతపల్లి గ్రామంలోని మాతృశ్రీ గడిబాపనమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ప్రారంభం సందర్భంగా మంగళవారం ఉదయం అమ్మవారికి మహా కుంభం కార్యక్రమం, గ్రామ ప్రజలు అమ్మవారికి ఘనంగా సారె సమర్పించారు. ప్రత్యేక పూజలు అనంతరం అమ్మవారికి ఉయ్యాల సేవ నిర్వహించారు. ఆలయ అర్చకులు బత్తిన రామకోటేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గం శాసనసభ్యులు మిరియాల శిరీష విజయభాస్కర్ దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి గండేపల్లి సత్య రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రంపచోడవరం ధర్మ ప్రచార భక్త మండలి సమన్వయకర్త నల్లమిల్లి వేంకట రామారెడ్డి, గ్రామ పెద్దలు, విశ్వహిందూ పరిషత్ కార్యవర్గసభ్యులు, గ్రామస్తులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. బాపనమ్మ అమ్మవారి ఉత్సవాలు జరిగే ఐదు రోజులు విద్యుత్ దీపాల అలంకరణతో నిత్యం అమ్మవారికి ప్రత్యేక పూజలు, సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు.

## ఏకగ్రీవంగా "ఏపిజిఈఏ" కాకినాడ తాలూకా సంఘం ఎన్నికలు



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపిజిఈఏ) కాకినాడ తాలూకా సంఘం ఎన్నికలు కోర్టు కాంప్లెక్ ఆవరణలో ఉన్న కాకినాడ జిల్లా సంఘ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జగన్నాథం, కార్యదర్శి జ్యోతుల రాంబాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ రత్నరాజు అధ్యక్షతన జరిగింది. దీనిలో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపిజిఈఏ) కాకినాడ తాలూకా సంఘం అధ్యక్షుడుగా గోవాలసతీష్‌కుమార్(బి.సి.వెల్ఫేర్), కార్యదర్శి గా బి.ప్రభారాణి (వైద్య ఆరోగ్యశాఖ), అసోసియేట్ ప్రెసిడెంట్ డాక్టర్ పి.వి.కృష్ణ (పి.అర్.జూనియర్‌కాలేజ్),కోశాధికారిగా ఎం.సూర్యబాబు (సేల్ టాక్స్), కార్యనిర్వాహక కార్యదర్శిగా కారపు సూర్య శివప్రసాద్ (బి.సి. వెల్ఫేర్), వైస్ ప్రెసిడెంట్ జి. శ్రీదేవి (సేల్ టాక్స్), డాక్టర్ కె.ఎస్.సునీత(వైద్యఆరోగ్య),ఈ.ఎస్.వి.పట్టాభిరామయ్య (పంచాయ తీ రాజ్), ఎన్. అనంతలక్ష్మి (జి.జి.హెచ్), ఐ.కె. రాంజీ (అర్బన్ డెవలప్మెంట్), డాక్టర్ శైలజ (జి.జి.హెచ్), మహంతి యామినీ ప్రత్యూష (కమర్షియల్ టాక్స్), ఉపకార్యదర్శులుగా వై.నరేష్ కుమార్ (జిల్లా పరిషత్), వి.వి.ఎల్. నరసింహరావు (ఐ.టి.ఐ.), కె.వి. ఇందిరా భాను(జిల్లాపరిషత్), కె.శ్రీనివాసయాదవ్ (అర్.డబ్ల్యూ.ఎస్), కె.విజయ సారథి (వైద్య ఆరోగ్య), జె.ఉదయ్ సామ్రాట్ (రిజిస్ట్రేషన్), వరదా సురేష్ (అర్బన్ డెవలప్మెంట్) లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కాకినాడ తాలూకా కమిటీని ఉద్దేశించి ఎన్నికైన ప్రతీ సభ్యుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం వల్ల ఉద్యోగులకు ఒనగూరే ప్రయోజనాలు వివరించి, జిల్లా సంఘాన్ని బలోపేతం చేసేందుకు ఒక్కొకరు అయిదు మంది సభ్యులను చేర్చాలని కోరుతూ రాష్ట్రంలో కె.అర్.సూర్యనారాయణ నాయకత్వానికి మరింత బలం చేకూర్చాలని కోరారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్... ఐదుగురు మావోయిస్టులు మృతి

### -ముగ్గురు మృతదేహాల స్వాధీనం
### - మృతుల్లో 25 లక్షల రివార్డు కలిగిన మావోయిస్టు
### - కొనసాగుతున్న గాలింపు చర్యలు

**చింతూరు, మేజర్‌న్యూస్ :** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని దంతివాడ జిల్లా గీదం పోలీస్ స్టేషన్ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పోలీసులు, భద్రతా దళాలు ఐదుగురు పురుష మావోయిస్టులను హతమార్చారు. ముగ్గురు మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. సంఘటన స్థలం నుండి 303 రైఫిల్, ఇతర ఆయుధాల ను, మందుగుండు సామాగ్రి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఎన్‌కౌంటర్లో రూ.25 లక్షల రివార్డ్ కలిగిన తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లా దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు సుధీర్ అలియాస్ సుధాకర్ గా గుర్తించారు. ఏడాది జనవరి నుండి ఇప్పటివరకు వందమంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్లో మృతి చెందారు. దంతివాడ, బీజాపూర్, గీదం పోలీస్ స్టేషన్ పరిధిలోని గిరసాపార, నెల్గొడా, బొడగా, గెలు ఇకేలి గ్రామాల సరిహద్దుల్లో మావోయిస్టు క్యాడర్ లోని ఉనికి గురించి సమాచారం అందుకున్నట్లు బీజాపూర్ ఎస్పీ గౌరవ రాయ్ తెలిపారు. దంతివాడ డిఆర్‌జి, బస్టర్ ఫైటర్స్, మావోయిస్టు వ్యతిరేక బృందం ఆపరేషన్‌కు బయలుదేరిందని, మంగళవారం ఉదయం 8 గంటలనుండి కాల్పులు ప్రారంభమయ్యాయని, ఎన్‌కౌంటర్ అనంతరం సెర్చ్ ఆపరేషన్ లో ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు తెలిపారు. మరో ఇద్దరిని గుర్తించను నట్లు దంతివాడ రేంజ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ కమలోచన్ కస్యప్ తెలిపారు. గాలింపు చర్యలు పూర్తి అయిన తర్వాత పూర్తి సమాచారం అందిస్తామని తెలిపారు. బస్తర్ అభివృద్ధి కోసం భద్రతా దళాలు మావోయిస్టుల ఏరివేత కోసం డిఆర్‌జి, యస్‌టియఫ్, బస్తర్ ఫైటర్స్, ఐటిబిపి, సిఎఎఫ్, కోబ్రా, సిఆర్పిఎఫ్ దళాలు అంకిత భావంతో పనిచేస్తున్నాయని బస్తర్ రేంజ్ ఇన్స్పెక్టర్ జనరల్ సుందర్ రాజ్ పట్వా పేర్కొన్నారు. దీని ఫలితంగా 83 రోజుల్లో 100 మావోయిస్టులను హతమార్చినట్లు పేర్కొన్నారు. గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు తెలిపారు.